

## వంద రోజుల పాలనపై సంతృప్తి

'ఇది మంచి ప్రభుత్వం'లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

5 లో...

నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 24 సెప్టెంబరు 2024 పేజీలు 8

### జగన్‌రెడ్డి రాక్షస పాలనతో

# రాష్ట్రం అధోగతి

**వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసిన ఘనుడు - జగన్ పాలనలో అంతా అరాచకమే**

**'ఇది మంచి ప్రభుత్వం' సభలో విమర్శించిన మంత్రి అనగాని**



రేపల్లే, మేజర్‌న్యూస్: జగన్‌రెడ్డి తన పాలనా కాలంలో నియంత రాక్షస పరిపాలన చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. సోమవారం పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన 'ఇది మంచి ప్రభుత్వం'లో ఆయన మాట్లాడుతూ 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో రాజధాని లేని రాష్ట్రానికి, రాజధాని అమరావతిని మహానగరం నిర్మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేశారని గుర్తుచేశారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన సైకో జగన్ అబద్ధాలు, మాయమాటలతో ప్రజలను నిండా ముంచాడని, రాష్ట్ర అభివృద్ధిని 30 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లాడని మండి పడ్డారు. పేదలను, నిరుద్యోగులను ఆదుకోవాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆనాడు పాలన చేశారని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక తాడేపల్లి ప్యాలెస్‌కు పరిమితమై వ్యవస్థలను నిర్వీర్యం చేశాడని ఆరోపించారు. రూ.13 లక్షల కోట్లు అప్పులు చేసి ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రతి నెల ఒకటో తారీఖున ఉద్యోగులకు

మిగతా 3లో





# రూ.70 కోట్లతో విద్యుత్తు పనులు

**రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యల పరిష్కారానికి చర్యలు**

**చాకిరాలలో నూతన సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఉగ్ర**

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ పరిధిలో రూ.70 కోట్లతో చేపట్టిన విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం ఉదయం కనిగిరి నియోజకవర్గం, కనిగిరి మండలం, చాకిరాల గ్రామ పంచాయతీలో రూ.3 కోట్లతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలసి ప్రారంభించారు. అనంతరం సబ్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కనిగిరి నియోజక వర్గ పరిధిలో వ్యవసాయ రంగంపై ముఖ్యంగా బోర్ల పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, రైతాంగం ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఆర్డీఎస్ స్కీమ్ కింద 70 కోట్లతో చేపట్టిన విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతం రైతాంగం కొత్త సబ్ స్టేషన్స్ కావాలని కోరడం జరిగిందని, ప్రాధాన్యతా క్రమంలో కొత్త సబ్ స్టేషన్స్ మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అలాగే కనిగిరి నియోజకవర్గ పరిధిలో పాడైన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అనేక మంచి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. త్వరితగతిన వెలుగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి ఈ ప్రాంత సాగు, తాగునీటి సమస్యను

మిగతా 3లో

# ప్రజల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం





పామూరు, వెలిగండ్ల, మేజర్‌న్యూస్ : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం కనిగిరి నియోజకవర్గం, పామూరు, వెలిగండ్లలో ఏర్పాటు చేసిన 'ఇది మంచి ప్రభుత్వం'లో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పామూరు మండల కేంద్రంలో రూ.5 కోట్లతో నిర్మించనున్న 23 అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెట్టపాలెంలోని శ్రీశ్రీశ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న ఆరాధన మహోత్సవాల్లో పాల్గొన్నారు. ఆతర్వాత నాగిరెడ్డిపల్లిలో కోటి 87 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. వెలిగండ్ల ఎస్‌సీ కాలనీలో 65 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. 43.60 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనాన్ని, 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన

మిగతా 3లో

**వంద రోజుల్లోనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం**

**ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు**

**మాటతప్పని ఎన్డీయే సర్కార్‌గా ప్రజలు నుంచి ప్రశంసలు**

**పేదల ఆకలి తీర్చేందుకే 'అన్నా క్యాంటీన్లు'**

**పామూరు, వెలిగండ్లలో 'ఇది మంచి ప్రభుత్వం' సభల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**



# ప్రజల మనస్సు గెలిచిన ఎన్డీయే ప్రభుత్వం

**వంద రోజుల పాలనపై ప్రజలంతా సంతృప్తి**

**ప్రజల సంతోషమే లక్ష్యంగా పథకాలు అమలు**

**'ఇది మంచి ప్రభుత్వం'లో ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: వంద రోజుల పాలనలో సుపరిపాలన అందించి ప్రజల మనస్సును ఎన్డీయే ప్రభుత్వం గెలుచుకుందని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. సోమవారం సాయంత్రం ఒంగోలు నగరంలోని 2వ డివిజన్ పరిధిలోని ముక్తినూతలపాడులో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఇది ప్రజలు కోరుకున్న మంచి ప్రభుత్వమని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100 రోజులలో అమలు చేసిన పథకాలు

మిగతా 3లో

## సత్తా చాటిన బాపట్ల విద్యార్థులు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఇటీవల గుంటూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో బాపట్ల విద్యార్థులు ప్రతిభ కనపరచి బహుమతులు సాధించారని యూ సీ మాస్ బాపట్ల సంస్థ డైరెక్టర్ బౌనిగల రాజేంద్రప్రసాద్ తెలియజేసారు. ఆదివారం పట్టణం లోని యూ సీ మాస్ అబాకస్ ఇన్స్టిట్యూట్ నందు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మత్యశాఖ జిల్లా అధికారి డి సురేష్ పాల్గొని మాట్లాడుతూ అబాకస్ నేర్చుకోవడం వలన పిల్లలకు ఎంతో ఉపయోగం ఉందని, రాబోయే రోజుల్లో పోటీ పరీక్షలకు అబాకస్ చాలా ఉపయోగం అన్నారు. అబాకస్ నేర్చుకున్న విద్యార్థులు పోటీ పరీక్షల్లో ఖచ్చితంగా విజయం సాధిస్తారు అన్నారు. అబాకస్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలని అధిరోహించాలి అని చిన్నారులను దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రముక్క వ్యాపార వేత్త మధిర భూషణ్ రావు, వెటర్నరీ ప్రొఫెసర్ భూషణం, సంస్థ డైరెక్టర్ వనామా స్మైలీ, కోర్స్ ఇన్స్ట్రక్టర్ సాహితీ పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం- ప్రజల్లోకి కూటమి నాయకులు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కొండుబోట్లవారిపాలెం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఓంకార్ నేతృత్వంలో సెక్రెటరీ కృష్ణమూర్తి అధ్యక్షతన పాల్గొన్నటువంటి బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, టిడిపి బాపట్ల పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ, టిడిపి కార్యకర్తలు, జన సైనికులు,గ్రామ సచివాలయ సిబ్బంది అందరూ కలిసి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో చేసిన కార్యక్రమాల గూర్చి గడపగడపకు తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించి కరపత్రాలను అందించడం జరిగింది.

## సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ చేయూత




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు పలు రకాల విద్యా పరికరాలను అందించారు.ఈ సందర్భంగా గుర్రం మురళీమోహన్ మాట్లాడుతూ వరదల కారణంగా పుస్తకాలు,పెన్నులు,బ్యాగులు, పాడైన కారణం చేత వారికి సహాయం చేయాలని మానవతా దృక్పథంతో కృష్ణా నది లంక గ్రామాలైన అముదార్లంక, జువ్వలపాలెంలో విద్యార్థిని, విద్యార్థులకు సేవ చేయాలనే సంకల్పంతో 50 మంది విద్యార్థుల కు బ్యాగులు,నోట్ బుక్స్,జామెంట్రీ బాక్స్, పెన్నులు,పెన్సిల్లు,ఎరేజర్స్, బిస్కెట్ ప్యాకెట్లు అందచేయడం జరిగిందని బాపట్ల జిల్లా అధ్యక్షులు గుర్రం మురళీ మోహన్ తెలిపారు. వరదల వల్ల మానసికంగా కృంగిపోయిన విద్యార్థులకు చేయూత నిస్తున్నామన్నారు.భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు సంఘం తరపున నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాఆర్థిక కార్యదర్శి ఏ జాకబ్,జిల్లా ఉపాధ్యక్షులు శివరామకృష్ణ, కుటుంబ రావు,ఎస్టేట్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఏడు అర్జీలు



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వస్తున్న అర్జీలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని ఆర్డీవో హేలా షారోన్ అన్నారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారాలు చూపించాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తుందన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల వేదికకు ఏడు అర్జీలు వచ్చాయని తెలిపారు. నగరం మండలం సిరిపూడి గ్రామం నుండి అప్పికట్ల చంద్రావతి మరో ఐదుగురు రైతులు కలిసి వారి పంట భూమి ప్రక్కన చెరువులు త్రవ్వడం వలన పంట సాగు చేసుకుందుకు వీలుపడటం లేదని సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ ఇచ్చారు. నగరం మండలం పెదమట్లపూడి గ్రామం నుండి తాడేపల్లి మం గమ్మ మరో ఐదుగురు రైతులు కలిసి వారి పంట భూములు ప్రక్కన చెరువులు త్రవ్వడం వలన పంట సాగు చేసుకోలేక పోవుచున్నామని కావున సదరు సదరు సమస్యను పరిష్కరిం చవలసిందిగా కోరుతూ మరో అర్జీ రేపల్లె మున్సిపాలిటీ నుండి 28 వార్డు నందు డ్రైనేజీ సమస్యను పరిష్కరించవల సిందిగా కోరుతూ ఒక అర్జీ రేపల్లె మున్సిపల్ పార్కు వద్ద తోపుడు బండ్ల నియంత్రణ పార్కు నందు మురిగు కాలువ పూడిక తీయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ. నగరం మం డలం పెద్దపల్లి గ్రామం నందు డ్వాక్రా గ్రూప్ నందు జరిగిన అవకతవకలను పై విచారణ జరిపి సమస్యను పరిష్కరిం చవలసిందిగా కోరుతూ ఒక అర్జీ. రేపల్లె మండలం మోల్లగుంట గ్రామ కాపరుస్తులైన కొల్లాటి సాయినాథ్ అనువారు గంగడిపాలెం నందు కనక గల భూమిని ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ మొత్తం 7 అర్జీలు వచ్చాయని తెలిపారు.

# రక్తదానం వల్ల అపోహలు నమ్మవద్దు




రేపల్లే, మేజర్‌న్యూస్: రక్తదానం వల్ల సమాజంలో ఉన్న అపోహలను నమ్మవద్దని రక్త దానం చేయడం ప్రాణ దానంతో సమాన మని శ్రీ ఏ. బి. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశా లప్రిన్సిపాల్ డాక్టర్. రవి చంద్ర కుమార్ అన్నారు. సోమవారం ఎన్ సి సి, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్తంగా రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్త దాన శిబిరం నిర్వచించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛంద రక్తదానం పట్ల సుముఖుతతో ముందడుగు వేయాలని కోరారు. ఇండియన్ రెడ్ క్రాస్, రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ రక్త నిధి కేంద్రంలో రక్తం యొక్క నిల్వలు పూర్తిగా క్షీణించిన నేపథ్యంలో ఎన్ సి సి క్యాడట్లు కళాశాల విద్యార్థులు రక్తం దానం చేయుటలో ముందుండాలి అని కోరారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి నష్టాలు జరగవాలని యువత మరింత ఆరోగ్యం పొందుకుంటారని డాక్టర్ వసంతం తెలిపారు. 30 మంది రక్త దాతలు పాల్గొని రక్తాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఎన్.సి.సి విద్యార్థులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: డిఎంహెచ్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఆశా వర్కర్ల సమస్యలను నా పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తానని మిగిలిన సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ తెలిపారు. బాపట్ల పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల ప్రాంగణంలో ఉన్న వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు ఆశా వర్కర్లతో నిర్వహిం చిన సమావేశంలో వారి సమస్యలను పరిష్కరించాలంటూ నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆశ వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ లీడర్ స్పందించి వారికి సంబంధంలేని పనులు చేపించి వారిపై పని భారాన్ని పెంచుతున్నారని డి ఎం హెచ్ ఓ కి చెప్పారు. ఆశా వర్కర్లకు సంబంధించిన పలు సమస్యలను నివేదిక ద్వారా యూనియన్ లీడర్లు ఆశా వర్కర్లు డిఎంహెచ్ఓ కి అందజేశారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ ఆశ నోడల్ ఆఫీసర్ వీ రూపస్ పాల్, యూనియన్ లీడర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సాయం చేయటానికి విద్యా సంస్థలు ముందుకు రావడం అభినందనీయం






రేపల్లే, మేజర్‌న్యూస్: వరద బాధితులకు సహాయం చేయడానికి రామకృష్ణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో రామకృష్ణ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ కుర్ర మహేష్ విద్యార్థులు లక్ష రూపాయల చెక్కును మంత్రికి అందజేశారు ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవిం చినప్పుడు ప్రైవేట్ విద్యాస ంస్థలు సహాయం చేయడానికి ముందుకు రావడం అందు లోనూ సేవా కార్యక్రమాలలో రామకృష్ణ పబ్లిక్ స్కూల్ ముందుంటుందని మంత్రి స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

# ఆర్యవైశ్య సంఘం మండల ఎన్నికలు ఏకగ్రీవం



నగరం, మేజర్‌న్యూస్ : శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం స్థానిక మండల ఎన్నికలు జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు తూనుగుంట్ల శ్రీనివాసరావు నేతృత్వంలో ఏకగ్రీవంగా నిర్వహించారు. అధ్యక్షులుగా పెనుగొండ వెంకటకృష్ణారావు, ఉపాధ్యక్షులుగా స్వామి లక్ష్మణరావు, కార్యదర్శిగా దుంపా తాండవ కృష్ణ, కోశాధికారిగా కనికిచర్ల బాల గోపాల్‌లను ఎన్నుకున్నారు. వీరు 2024-26 ఆర్థిక సంవత్సరాల్లో ఈ పదవుల్లో కొనసాగుతారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులుగా బయ్యా ఆంజనేయులు, పొన్నూరు శ్రీనివాసరావు, సంఘ నాయకులు పేర్ల నాగేశ్వరరావు, పేర్ల మంగయ్య, పేర్ల హనుమాన్, కాళేపల్లి సురేష్, పేర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కె.వి.ఆర్ ఎం.కె.ఆర్ కాలేజ్ సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో వరద బాధితుల సహాయ నిధికి దాతలు విరాళాలు అందిస్తున్న నేపథ్యంలో బాపట్ల నియోజకవర్గం పిట్టల వాని పాలెం మండలం ఖాజీపాలెం కే.వి.ఆర్, యం.కే.ఆర్ కాలేజ్ ప్రెసిడెంట్ మంతెన నరసరాజు వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 1లక్ష రూపాయలు చెక్కును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి అందజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మృతుని మట్టి ఖర్చులకు గాను గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెం రాజు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన బేతపూడి జ్ఞాన సుందరరావు అనారోగ్యంతో చనిపో యాడని, కలపాల రాంబాబు గ్రేస్ ఫౌండే షన్ సభ్యులు దున్న తిరుపతి బాబుకు ఫోన్ చేసి తెలియపరిచారు.తిరుపతి బాబు ఈ విషయాన్ని గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెం రాజుకు తెలియ పరచగా 5000 రూపాయలు పంపించారు.గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు కోకిలి గడ్డ రాగోలు, బండిల సురేషు,పెరవలి మస్తాన్, ఉప్పల ఇర్మియ,రామగిరి జోగులు, బం డిల కోటేశ్వరరావు, కనపాల కోటేశ్వరరా వులు, దున్న తిరుపతి బాబు ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యు రాలైన బేతపూడి మల్లేశ్వరికి రూ 5 వేలు అందించారు.

## ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



నగరం, మేజర్‌న్యూస్ : వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందు కు ప్రతి మంగళ, బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్ర మం నిర్వహిం చనున్నట్లు స్థానిక మం డల వ్యవసా యాధికారి వి. రమేష్‌బాబు చెప్పా రు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక మం డల పరిధిలోని అన్ని గ్రామ పంచా యితీ ల్లో వ్యవసాయ అనుబంధ శాఖల సమన్వయంతో నిర్వహి స్తున్నామన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి, నికరాదా యం దిశగా రైతులను ప్రోత్సహి స్తామని, రేపు అనగా మంగళవారం నిర్వహించే నగరం, పూడివాడ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్ర మంలో రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.



## ప్రజల మనస్సు గెలిచిన ఎన్డీయే ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి** వివరించడంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచిన పింఛన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, 16,500 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, నైపుణ్యాభివృద్ధి సెంటర్ల ఏర్పాటు వంటి 5 ప్రధాన అంశాలపై తొలి సంతకాలు చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, పలువురు ప్రజా ప్రతినిధులు, పలు డివిజన్ల టిడిపి నాయకులు, ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు, పెద్ద సంఖ్యలో ప్రజలు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందీ దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కంభం పట్టణంలోని మన్నాన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం నాడు రాజభాష హిందీ దినోత్సవ కార్యక్రమాన్ని సత్య రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు మహబూబ్‌ఖాన్, అర్ధవీడు విద్యాశాఖాధికారి సత్తార్, బేస్తవారిపేట విద్యాశాఖాధికారి విద్యాశాఖ అధికారి కాశయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే రాజభాష ఇది దినోత్సవాన్ని నిర్వహించాలని, 9,10 తరగతుల పాఠ్యాంశాలను కుదించాలని, 10 సెక్షన్లు దాటితే అదనంగా ఉపాధ్యాయున్ని నియమించాలని, హిందీ భాషను ప్రాథమిక స్థాయి నుంచి పాఠశాలలో పరిచయం చేయాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా హిందీ ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య, అధ్యక్షుడు సుభాని, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, హిందీ ప్రచార సభ నిర్వాహకులు మధుసూదనరెడ్డి, కార్యనిర్వాహకులు కాశింవలి, భాస్కర్, సునీల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.





## అధికారులు నిర్లక్ష్యం వీడాలి

### సకాలంలో ప్రజల అర్జీలకు పరిష్కారం చూపాలి
### 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి
### 'మీ కోసం'లో కలెక్టర్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' అర్జీలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుంచి ఆమె అర్జీలు స్వీకరించారు. ఇందులో మొత్తం 346 అర్జీలు వచ్చాయి. వీటి పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టరు స్పష్టం చేశారు. అర్జీదారులతో మాట్లాడుతున్న ఫొటోలతోపాటు పరిష్కరించిన ఎండార్స్మెంట్లు కూడా సైట్లో అప్లోడ్ చేయాలని ఆమె చెప్పారు. ఆర్థిక అంశాలతో ముడిపడిన సమస్యలైతే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఇక నుంచి ప్రతి సోమవారం మధ్యాహ్నం మండల స్థాయి అధికారులతో మీకోసం అర్జీలు పరిష్కరిస్తున్న తీరు, పెండింగ్ కోర్టు కేసులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని కలెక్టర్ ప్రకటించారు. పత్రికలలో ప్రచురితమైన వివిధ ప్రజా సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించి సంబంధిత రిపోర్టులను కూడా కలెక్టరేట్‌కు పంపాలని ఆమె స్పష్టం చేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 26తో ఈ కార్యక్రమం ముగియనున్నందున ప్రతి ఇల్లు కవర్ కావాలని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలోనూ ఉద్యోగులు, ప్రజలందరూ పాల్గొనేలా చూడాలని, అన్ని శాఖలూ ఈ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్యూఆర్ కోడ్ ద్వారా లాగిన్ అయి అభిప్రాయాలను పంచుకుంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకంతో కూడిన ప్రశంసాపత్రం డౌన్‌లోడ్ చేసుకోవచ్చనే విషయంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, సి.పి.ఓ. డి.వెంకటేశ్వర్లు, కోర్టు కేసుల నోడల్ ఆఫీసర్ లోకేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి రాక్షస పాలనతో రాష్ట్రం అధోగతి





**మొదటి పేజీ తరువాయి** వేతనాలు చెల్లిస్తున్నామని చెప్పారు. రివర్స్ టెండరింగ్ పేరుతో రాష్ట్రాన్ని రివర్స్‌లో నడిపాడని దుయ్యబట్టారు. అభివృద్ధి, సంక్షేమం పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలనే ఆశయంతో పాలన సాగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి కాలంలో రాష్ట్రంలో చీకటి సామ్రాజ్యం రాజ్యమేలిందన్నారు. శాండ్, వైన్, మైన్ మాఫియాలు చెలరేగాయని అన్నారు. హిందువులకు పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదంలో కూడా అవినీతికి పాల్పడి దొంగ పనులు చేశారని మండిపడ్డారు. అన్ని మతాల మనోభావాలను కాపాడాల్సిన జగన్ లడ్డు ప్రసాదంలో అవినీతికి పాల్పడటం సిగ్గుచేటన్నారు. నోటు మీద గాంధీ బొమ్మపై ఉన్న ప్రేమ జగన్మోహన్ రెడ్డికి ప్రజలపై లేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. రేపల్లె పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్థిరమైన రూప కల్పనతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధర్ గూడపాటి శ్రీనివాసరావు, అనగాని శివప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు సలిగల రాజశేఖర్‌బాబు, కమిషనర్ సాంబశివరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు జిపి రామారావు, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, నాయకులు తాత ఏడుకొండలు, వెనిగళ్ళ సుబ్రమణ్యం, ధర్మతేజ, కొలసాని రాము, సాయి తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**మొదటి పేజీ తరువాయి** సభల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడు తూ చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఈ వంద రోజులు పాలన అందుకు ఉదాహరణ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేందుకే 'ఇది మంచి ప్రభుత్వం' ద్వారా ప్రజా వేదికలను నిర్వహిస్తున్నామన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి హామీని నెరవేర్చడం జరుగు తుందన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పథకం కింద పనులు జరుగుతున్నాయని, పంచాయతీలు వాటిని సద్వినియోగం చేసుకోవా లన్నారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేయడం జరిగిందని, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం నుండి పంచా యతీలకు మంజూరైన నిధులను పంచాయతీలకే విడుదల చేసిందని తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులవు తున్న సందర్భంగా ఈనెల 20 నుంచి ఇది మంచి ప్రభుత్వం నినాదంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజల్ని కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుంద న్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేస్తామని, మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణ అమలు చేస్తామన్నా రు. రూ.5 కోట్లతో పామూరులో అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని, రానున్న రోజుల్లో మరో 5 కోట్లతో సైడు డ్రైన్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జాన్ ఇర్విన్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## రూ.70 కోట్లతో విద్యుత్తు పనులు

**మొదటి పేజీ తరువాయి** పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల కనిగిరి నియోజకవర్గంలో విద్యుత్ లైన్ తెగి ముగ్గురు మరణించడం బాధాకరమని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే నా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా త్వరగా అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఇలాంటి సంఘటనలకు సంబంధించి పెండింగ్‌లో వున్న కేసులను క్లియర్ చేసి బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కనిగిరి నియోజకవర్గ పరిధిలో ఎక్కువ మంది రైతులు బోర్లపై ఆధారపడి జీవిస్తున్నారని, ఈ ప్రాంత రైతులు ఓల్టేజ్ సమస్య ఎదుర్కొంటున్నారని, పెద్ద సంఖ్యలో సబ్ స్టేషన్లను మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల విద్యుత్ లైన్ తెగి ముగ్గురు మరణించిన సందర్భంగా వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల చెక్కును మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందజేశారు. అనంతరం ఆరుగురు షిఫ్ట్ ఆపరేటర్లకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ గఫూర్, ఎంపిపి డి.ప్రకాశం, విద్యుత్ శాఖ ఎస్.ఈ సత్యనారాయణ, ఆర్డీఓ జాన్ ఇర్విన్, విద్యుత్ శాఖ అధికారులు, కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కుమారు స్వామిని పరామర్శించిన మంత్రి అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఇటీవల విజయవాడ రమేష్ హాస్పటల్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామిని సోమవారం పొన్నపల్లి లోని ఆయన స్వగ్రహములో రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ పరామర్శించారు. ఆరోగ్యం విషయాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు భరోసా తెలిపారు. కార్యక్రమంలో తాత ఏడుకొండలు, గూడ పాటి శ్రీనివా సరావు, విస్సం శెట్టి శ్రీనివాసరావు, సనక శ్రీనివాసరావు, వీరంకి వెంకట శివ, కందుల వెంకటేశ్వర రావు, తాత సీతయ్య, పులి ఏడుకొండలు, దివి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## టీడీపీలోకి వెంకటపురం వైసీపీ సర్పంచ్



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు వెంకటపురం గ్రామ సర్పంచ్ మారేడు శ్రీలక్ష్మి వైసిపీని వీడి టిడిపిలో చేరారు. దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఈ చేరిక జరిగింది. గొట్టిపాటి లక్ష్మితో పాటు ఎమ్మెల్సీ అశోక్ బాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు డా.నుకసాని బాలాజీ, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య సమక్షంలో సర్పంచ్ మారేడు శ్రీలక్ష్మి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




దర్శి, మేజర్‌న్యూస్ : పరిసరాలు ను పరిశుభ్రంగా ఉంచుకొన్నట్లు అయితే అంటు వ్యాధులు రాకుండా ఉంటాయని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి మున్సిపల్ పరిధిలోని 4 వార్డులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు మందులను గొట్టిపాటి లక్ష్మి, ఎమ్మెల్సీ అశోక్ బాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు నుకసాని బాలాజీ, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమం

- ప్రజలు మెచ్చుకునే విధంగా పరిపాలన సాగిస్తున్న చంద్రబాబు
- అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన
- ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం



రేపల్లే, మేజర్‌న్యూస్: సంక్షోభంలోనూ ప్రజలకు సేవ చేయడంలో ఎక్కడ వెనకడుగు వేసే ప్రసక్తి లేదని దానికి నిదర్శనం ముఖ్యమంత్రి వరదల సమయంలో విజయవాడలో బస చేయడమేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ప్రజలకిచ్చిన హామీలను సమర్థంగా అమలు చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. సోమవారం పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా పాలన సాగుతోందని అన్నారు. సంక్షోభంలోనూ అభివృద్ధి... సంక్షేమం ప్రజలకు అందిస్తూ వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం, ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో కూటమి సభ్యులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు పింఛన్లు రూ.3000 నుండి రూ. 4000 రూపాయలకు, విభిన్న ప్రతిభావంతులకు రూ 3000 నుండి రూ .6000 రూపాయలు పెంచుతామని చేసిన వాగ్దానం నెరవేర్చుకున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జులై 1వ తేదీన రాష్ట్రంలో అవ్వ తాతలకు పెంచిన రూ .4000 లతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన ఏరియర్లు రూ. 3000 కలిపి ఒక్కో లబ్ధిదారునకి రూ.7 వేల రూపాయలు వారి ఇంటి వద్ద అందజేయనున్నారు. 28 వర్గాలకు చెందిన 65, 18, 496 మంది పింఛన్ లబ్ధిదారులకు ప్రతి నెల ఇస్తున్నట్టు తెలిపారు. ప్రజలందరి మద్దతుతో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చటమే ప్రథమ కర్తవ్యంగా భావించి మాట ఇచ్చిన ప్రకారం పింఛన్ లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ,వైస్ చైర్మన్ లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధర రావు, గూడపాటి శ్రీనివాసరావు(జి.ఎస్) అనగాని శివప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు సలిగల రాజశేఖర్ బాబు, ఆర్డీవో హేలా షారోన్, ఎమ్మార్వో శ్రీనివాసరావు, కమిషనర్ సాంబశివరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు జిపి రామారావు, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, నాయకులు, తాత ఏడుకొండలు,కొలసాని రాము, వెనిగళ్ళ సుబ్రమణ్యం, ధర్మ తేజ, సాయి, కౌన్సిలర్లు కాప్షన్ సభ్యులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరలు పాల్గొన్నారు.

## యలవర్రులో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: అమృతలూరు మండలం యలవర్రు గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు. గడపగడపకు తిరిగి 100 రోజుల పాలన గురించి ఎమ్మెల్యే ఆనంద బాబు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వందరోజుల ప్రభుత్వం పాలనపై గ్రామస్తులు ఆయన ముందు సంతోషం వ్యక్తపరిచారు.వంద రోజుల్లో వందకు మించి మంచి పనులు చేసిన ప్రభుత్వం"ఇది మంచి ప్రభుత్వం" తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకునీ వేల కోట్లు దోసెసిన జగన్మోహన్ రెడ్డి,ప్రభుత్వం వ్యవస్థలన్నిటిని నాశనం చేసిందన్నారు.వ్యవస్థలను గాడిని పెడతాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. యువతకు చదువు తోపాటు ఉద్యోగ భరోసా కల్పిస్తాం ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తాం రాష్ట్రాన్ని 2047 విజన్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. చిత్తశుద్ధితో పనిచేచి ప్రజలకు నాయకుడుగా కాకుండా సేవకుని గా పనిచేస్తా నన్నారు. అధికారంలోకి రాగానే ముందు మూడు నెలలు, అధికారంలోనికి వచ్చిన వచ్చిన నెలతో కలిపి 7000 పెన్షన్ అందించా మనీ పేర్కొన్నారు. వాలంటీర్ వ్యవస్థ లేకపోతే పెన్షన్ ఇవ్వలేరు అని చెప్పి,చంద్ర బాబు నాయుడు పై బురదజల్లి 50 మంది వృద్ధుల చావు కు కారణమైంది జగన్మోహన్ రెడ్డి తెలిపారు.ఇప్పుడు వాలంటరీ వ్యవస్థ లేకుండానే సచివాలయం సిబ్బందితో ఒక్కరోజులో 99 శాతం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పూర్తి చేస్తున్నామన్నారు. 2000 కు దొరికే ఇసుక ట్రాక్టర్ ని 7000 కి జగన్ మోహన్ రెడ్డి పెంచి దోచుకున్నాడు అన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రూ 2వేల కే ట్రాక్టర్ ఇసుక సామాన్యునికి అందుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిందన్నారు. జగన్మోహన్ రెడ్డి దోపిడీ పాలన చూసి ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారన్నారు.ఈ విజయం మీది కూటమి ప్రభుత్వానికి విజయం చేకూర్చిన మీకు బాధ్యతతో పని చేస్తామన్నారు. కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తో ఆడుకోటమే కాకుండా వేల కోట్లు దోచుకున్న జగన్మోహన్ రెడ్డి తిరపతి లడ్డు పవిత్రతను దెబ్బతీశారు. జంతువుల కొవ్వులు కలిపి హిందువుల మనోభావాలు దెబ్బతినేలా చేసింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం.సమావేశంలో పలు శాఖల అధికారులు,తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి: కలెక్టర్ మురళి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలను పరిష్కరించడంపై అధికారులు అధిక ప్రాధాన్యత చూపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపుగా, కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగిలినవి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పీజీఆర్ఎస్ లో 146 అర్జీలు నమోదయ్యాయి.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. పీజీఆర్ఎస్ కు ప్రాధాన్యతగా తీసుకోవా లన్నారు. ఇప్పటివరకు 191 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. పరిష్కారంలో నాణ్యత లోపించడం తోనే పునరావృతం అవుతున్నాయని అధికా రులను హెచ్చరించారు. పీజీఆర్ఎస్ పై అధికారులలో నిర్లిప్తత ఉండరాదన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రజలనుంచి సంతృప్తి స్థాయి పెరుగుతుందని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ కొరకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈనెల 30వ తేదీన జిల్లాస్థాయి ప్రణాళిక రూపొందిస్తామ న్నారు. స్వర్ణాంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు, సలహాలు స్వీకరించడానికి క్యూఆర్ కోడ్ అందుబాటులోకి తెచ్చామన్నారు. స్కానింగ్ చేసిన వెంటనే 11 రకాల ప్రశ్నలు ప్రత్యక్షం అవుతాయని, తద్వారా తమ సూచనలను ఆన్ లైన్ లో పొందుప రచవచ్చని వివరించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజల కొరకు స్వర్ణాంధ్ర విజన్ ప్రచార పత్రాలు ఉంచాలని కలెక్టర్ తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ క్యూ ఆర్ కోడ్ పత్రాలు సచివాలయాల ద్వారా ప్రతి కుటుంబానికి చేరవేయా ల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో జి రవీందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపండి

**ఎస్పీ తుషార్ డూడి**



బాపట్ల, మేజర్‌న్యూస్: అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికా రులను ఆదేశించారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వ హించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా నలుమూలల నుండి 89 మంది ఫిర్యాదుదారులు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని ఇచ్చిన అర్జీలను పరిశీలించి, వెంటనే సంబంధిత పోలీసు అధికా రులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచా రించి నిర్దిష్ట గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచా రించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు, బాపట్ల డిఎస్పి రామాం జనేయులు ఇతర పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు వెంకటాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ కార్యకర్త అరేటి నాగేశ్వరరావుని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి పరామర్శించారు. వైద్య వివరాలను అడిగి తెలుసు కొన్నారు. బాధితుడికి ఆర్థిక సహాయంను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డా. నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యే నారాపుసెట్టీ పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ 10 వేలు సాయం: గొట్టిపాటి



పామూరు, మేజర్‌న్యూస్ : విజయవాడ నగర వరద బాధితులను ఆదుకునేందుకు పట్టణానికి చెందిన టిడిపి యువ నాయకులు పెండ్యాల తిరుపతయ్య రూ. 10000 రూపాయల చెక్కును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పెండ్యాల తిరుపతయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), గుంటుపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గోగులమూడి శ్రీమన్నారాయణ డాక్టరేట్ ప్రదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు నేతాజీ నగర్ కాలనీకి చెందిన గోగులమూడి శ్రీమన్నారాయణ. గవర్నమెంట్ హైస్కూల్ మరియు గవర్నమెంట్ కాలేజీ లో చదివి ఉన్నత విద్యను అభ్యసించారు.ఈ మేరకు ఆంధ్ర విశ్వవి ద్యాలయ న్యాయ కళాశాల పరిశోధక విద్యార్థి గోగుల మూడి శ్రీమన్నారాయణకి ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరే ట్ డిగ్రీని ప్రకటించింది.ఈ సందర్భంగా సంబంధిత ఉత్తర్వులను యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఈ.ఎన్. ధనుంజయరావు గోగులమూడి. శ్రీమన్నారాయణకి తన కార్యాలయంలో అందజేసి అభినందించారు. యూని వర్సి టీ లోని డా. బి ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాలకు చెంది న ఆచార్య విజయలక్ష్మి పర్యవేక్షణలో "వాయు కాలు ష్యం - భారతీయ చట్టాలు మరియు ప్రభుత్వ విధా నాలు" అనే అంశానికి సంబంధించి చేసిన విశ్లేషణా త్మకమైన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రధానం చేశారు. జాతీయ స్థాయిలో నిర్వహించే వివిధ అంతర్జాతీయ జర్నల్స్ నందు తన పరిశోధక పత్రాలు ప్రచురించబడి నట్లు తెలియజేశాడు.

## ఐ ఓ టి అప్లికేషన్ అండ్ ఐడియాథాన్ ఆన్ ఏంబెడెడ్ సిస్టమ్స్‌పై విద్యార్థులకు అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండల పరిధిలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ నందు సోమవారం మూడు రోజుల వర్క్ షాప్ ప్రారంభించినట్లు ఆ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు ఎస్ లక్ష్మణరావు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈసీఈ విభాగంలో రెండవ మరియు మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎపైస్వే కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మూడో రోజుల వర్క్ షాప్ ప్రారంభించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐ ఓ టి) ఎంబెడెడ్ సిస్టమ్స్ పై అవగాహన కల్పించి వాటిపై ప్రయోగాలను నిర్వహిస్తారని ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ డి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులకు ఆధునిక పరిశ్రమలలో ఉన్నత ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉన్నాయని ఈసీఈ విభాగాధిపతి కే జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాప్ కు డాక్టర్ ఆర్. హరీష్ కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు

# వైసీపీ పాలకులు అన్ని వ్యవస్థలను సర్వనాశనం

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వం పాలకులు చేతగాని పాలనతో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సంక్షోభంలోకి నెట్టారు అని రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో సాధించిన ప్రగతి ని ప్రజలకు వివరించే అందుకు "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కనగాల గ్రామపంచాయతీ కార్యాలయం లో జరిగే కార్యక్రమానికి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వం" అని రాష్ట్ర ప్రజల చేత అనిపించుకుంటుంది ఈ కూటమి ప్రభుత్వం అని ఆయన



తెలిపారు. మన ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు ఉచితంగా ఇసుక ఇచ్చి గృహ నిర్మాణదారులకు బాసటగా నిలిచారు, అవ్వ తాతలకు 4000, దివ్యాంగులకు 6000 పెన్షన్ అందించారు. ఆకలితో బాధపడే వారికి అమ్మలాగా లక్ష మందికి అన్నా క్యాంటీన్ తో ఆకలి తీరుస్తున్నారు. మెగా డీఎస్సీ పై సంతకం పెట్టి నిరుద్యోగుల భవిష్యత్తుకు బాట వేశారు. ప్రకృతి విపత్తులు సమయంలో కష్టాలలో ఉన్న ప్రజలకు అప్పుడు లాగా తోడు నిలిచి వరదలపై విజయం సాధించారు. ప్రజల ఆస్తులకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు అభయం అందించారు. గత ప్రభుత్వం రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించలేదు రైతు బిడ్డకు తెలుసు రైతు కష్టం1674 కోట్ల రూపాయలు విడుదల చేసి ధాన్యం రైతులకు బకాయిలు చెల్లించారు. ఇలా మన ముఖ్యమంత్రి ఒక విజన్ తో పరిపాలన సాగిస్తున్నారు. రాబోయే రోజులలో ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వంద రోజుల పాలనపై సంతృప్తి: గొట్టిపాటి లక్ష్మి

కురిచేడు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. రాబోయే రోజుల్లో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్య సమస్యలు లేని పల్లెలుగా గ్రామాలను అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. నాలుగో రోజు 'ఇది మంచి ప్రభుత్వం'లో భాగంగా కురిచేడు మండలం, ఆవులమంద గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన సభలో ఆమె ప్రసంగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు పిడతల నేమిలయ్య పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించడంతో పాటు భవిష్యత్తులో అమలు చేయనున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం 'ఇది మంచి ప్రభుత్వం' ముఖ్య ఉద్దేశమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ రూ.4 వేలకు పెంపు, మెగా డీఎస్సీ నోటిఫికే షన్ విడుదల, గ్రామీణాభివృద్ధికి పంచాయతీలకు నిధులు కేటాయింపు, అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు రూ.5లకే భోజనం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు లాంటి హామీలను చంద్రబాబు అమలు చేశారని వెల్లడించారు. జగన్ చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఛిన్నాభి న్నమైన రాష్ట్రాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారన్నారు. సూపర్ సిక్స్ అమలులో భాగం



గా దీపావళి నాటికి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ, మండల, ఆవులమంద తెలు గుదేశం నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన కలెక్టర్ అన్సారియా





ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మరోసారి మానవత్వం చాటారు. సోమవారం తన క్యాంపు కార్యాలయం నుండి ప్రకాశం భవనానికి వస్తున్నప్పుడు ఒంగోలులోని చర్చి సెంటర్లో బ్రతుకుతెరువుకోసం సుమారు 5, 6 సంవత్సరాల వయస్సు కలిగి గాంధీజీ వేషం వేసి యాచిస్తున్న ఇద్దరు చిన్నారులను, వారితోపాటు ఉన్న కుటుంబ సభ్యులను చూసి చలించిపోయారు. వారిని కలెక్టరేట్‌కి పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడారు. గాంధీజీ వేషం వేసిన చిన్నారుల తల్లిదండ్రులతో కలెక్టకర్ మాట్లాడగా ఇద్దరు బిడ్డలతో పాటు తమకు నెల రోజుల పాప కూడా ఉందని వారు తెలిపారు. తమ స్వంత ఊరు అనంతపురం జిల్లా గుంతకల్లు అని వారు చెప్పారు. ఈ కుటుంబంతో పాటు ఒక విధవరాలు, కొమార దశలో ఉన్న ఆమె కుమార్తె కూడా ఉన్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలసి వారి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో భిక్షాటన చేయించడం సరికాదనీ, వారిని స్కూలుకు పంపించాలని చెప్పారు. తాను వికలాంగుడైన కారణంగా ఇలా చిన్నారులతో భిక్షాటన చేయించవలసి వచ్చినదని ఆ బిడ్డల తండ్రి తెలిపారు. అనంతరం ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వర రావు, మెప్మా పి.డి. రవికుమార్‌ను అక్కడకు పిలిపించి ఈ రెండు కుటుంబాల వారిని తక్షణమే రిమ్స్ ప్రాంగణంలోని పట్టణ నిరాశ్రయుల భవనానికి తరలించాలని కలెక్టర్ చెప్పారు. వీరికి కొత్త దుస్తులు ఇప్పించి అవసరమైన వైద్య పరీక్షలు చేయించాలని, పసి పాపకు వ్యాక్సినేషన్ వేయించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ రెండు కుటుంబాల వారికి కొత్త దుస్తులు ఇప్పించి ఆటోలో ఒంగోలు జి.జి.హెచ్‌కు తీసుకెళ్లి అవసరమైన వైద్య పరీక్షలు చేయించి నిరాశ్రయుల భవనంలో వసతి కల్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ వికలాంగునికి ఒక వీల్ ఛెయిర్‌ను కూడా అందజేశారు.

# బాపట్ల జిల్లా లోనే తెలుగు లిపి పుట్టింది

బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగు లిపి బాపట్ల జిల్లాలోని పురుడు పోసుకుంది. భట్టిప్రోలు రిపేర్ తెలుగులోకి మాతృక. బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలు శాసనం తెలుగు లిపి చరిత్రకు సంబంధించిన అతి ముఖ్యమైన ఆధారం. క్రీస్తుపూర్వం 3-1 శతాబ్దాల మధ్యకాలం నాటి భట్టిప్రోలు శాసనం బ్రాహ్మిలిపి లో ఉన్నది. అయితే భట్టిప్రోలు శాసనం లోని లిపి బ్రాహ్మీ లిపి కంటే భిన్నంగా, విలక్షంగా ఉంది. ఈ శాసనంలో ఉన్న లిపిలో కొన్ని అక్షరాలకే ప్రత్యక్షంగా తలకట్టు ఉండటం గమనించ తగినది అంటే ఈ లిపిలో అ- కారానికి ప్రత్యేకమైన గుర్తు ఉంది. ఉదాహరణకు బ్రాహ్మీ లిపిలో అక్షరం అ ఇలా ఉంటే భట్టిప్రోలు లిపిలో అదే అక్షరం తలకట్టుతో గ లాగా ఉంది. ఇటువంటి అ-కారాన్ని సూచించే తలకట్టు భట్టిప్రోలు లిపిలో నవ్యతను సూచి స్తుంది. అందువల్లే దీనికి భట్టిప్రోలు లిపి అని పేరు. భట్టిప్రోలు లిపి తర్వాత కాదంబలిపి గ పరిణామం చెందింది. ఇలా అనేక దశల తర్వాత క్రీస్తు శకం 5వ శతాబ్దం నాటికి ఈ భట్టిప్రోలు లిపి తెలుగు లిపిగా పరి



ణామం చెందింది. నిజానికి దక్షిణ భారతదేశ లిపులన్నీ భట్టిప్రోలు లిపి నుండే పరిణామం చెందాయి. జాతీయ ప్రాముఖ్యత కలిగినది బట్టుప్రోలు బౌద్ధ స్తూపం. ఈ బౌద్ధ స్తూపం వద్ద బుద్ధుని దాతువులతో పాటు భట్టిప్రోలు శాసనాలు రాతి ఔషధ పేటికలో లభించాయి. భట్టిప్రోలు పాలించిన కుబేరకరాజు ఈ శాసనాలను వేయించాడు. వీటిలోనే నందపురం ప్రస్తావన కనిపిస్తుంది అని తెలిపారు బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పుప్పాల చిట్టి సాయిబాబు తెలిపారు.

## గిన్నిస్ బుక్‌లో స్థానం సాధించిన అయినముక్కల గ్రామవాసి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలం ఆయన ముక్కల గ్రామానికి చెందిన తనుజ, విశాఖపట్నంలో జరిగిన స్వెటర్ల తయారీ లో ఉలన్ తో స్క్వేర్ లు చేయటం లో పాల్గొని అతి తక్కువ సమయంలో 58112 స్క్వేర్స్ చేసి "మహిళా మనోవికాస్" అనే సంఘం కొత్త గిన్నిస్ రికార్డు సృష్టించారు. ఇందులో మన పెద్దదోర్నాల మం డలం, లోని ఐన ముక్కల వాస్తవ్యులు ఉండటం మన గర్వకారణం. మూల వెంకటేశ్వర రెడ్డి సతీ మణి శ్రీమతి తనూజ వరుసగా ఇది మూడవ సారి రికార్డు సాధించగా, మూల రుత్విక్ రెడ్డి (11yrs), మూల రిషికేశ్వర్ రెడ్డి (7yrs) కూడా ఈ సారి గిన్నిస్ బుక్ లో స్థానం సాధించారు. టీవీ లు, సెల్ ఫోన్ ల కు అలవాటు పడిపోకుండా ఇంత చిన్న వయ సులో ఈ రికార్డు సాధించడం నిజంగా అభినం దనీయం. గ్రూప్ సభ్యులు 458 మంది లో రిషి అతి చిన్న వయస్సు కలవాడిగా ప్రత్యేక గుర్తింపు సాధించాడు.

## మానవత్వాన్ని చాటుకున్న మెప్మా రిసోర్స్ పర్సన్స్

### అనారోగ్యంతో మృతి చెందిన ఆర్‌పి కుటుంబానికి ఆర్థిక సహాయం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇటీవల మెప్మా ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్ లాయరపేట శ్రీ సాయి మణికంఠ మహిళా సమాఖ్యకు రిసోర్స్ పర్సన్‌గా పని చేస్తున్న పులిచర్ల శాంతి (34) గుండెకు సంబందించిన అనారోగ్య సమస్యతో స్థానిక కిమ్స్ హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయించుకొని 4రోజులు అనంతరం బ్రెయిన్ స్ట్రోక్ తో తేది 30 జూలై 2024న అకాల మరణం పొందారు. చాలా పేద కుటుంబానికి చెందిన శాంతికి ఇద్దరు పిల్లలు, కుటుంబ పరిస్థితి గురించి తెలిసిన ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్ తన వంతుగా 5వేలు సహాయం ప్రకటించారు. వెంటనే సీఎంఎం కొండయ్య, సీఓ లు, రిసోర్స్ పర్సన్స్ అందరు ఎవరికీ తోచినంత వారు 5వందలు, వెయ్యి, 2వేలు ప్రకటించారు. అలా అందరు మానవత్వాన్ని చాటుకొనగా 2లక్షలు వసూలు అయినాయి. అట్టి నగదును పిల్లలు 1) పులిచర్ల కార్తికేయ 11ఏండ్లు 6వ తరగతి 2) పులిచర్ల. లేఖన 10ఏండ్లు 5వ తరగతి అమ్మమ్మ, తాతయ్యల సమరక్షణలో చదువుకుంటున్నారు వారి ఇరువురి కి చెరి లక్ష రూపాయలు 10 సంవత్సరాల కాలానికి అమ్మమ్మ నామినీగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోర్ట్ స్ట్రీట్ బ్రాంచ్ నందు వారి సహాయం కూడా కలిపి ఫిక్సడ్ డిపాజిట్ చేసి, 2లక్షలు విలువైన బాండ్లను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డిఆర్వో ఆర్. శ్రీలత ద్వారా చిన్నారులకు అందచేశారు. కార్యక్రమంలో మెప్మా పీడీ తేళ్ళ రవికుమార్, సీఎంఎం కొండయ్య, సీఓలు, రవీంద్ర, సుబ్బారావు, మరియమ్మ, రమణమ్మ, రాజేశ్వరి, రూపాలక్ష్మి, రత్నకుమారి, మైమున్నిసా, మాధవి, పలువురు ఆర్పీలు పాల్గొన్నారు.

## పాఠశాలల మెయింటెనెన్స్ గ్రాంట్ విడుదల చేయాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పాఠశాలల మెయింటైన్ మెయింటినెన్స్ గ్రాంట్ వెంటనే విడుదల చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పరె వెంకట్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బహుజన టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కొత్తపట్నం మండలం వివిధ పాఠశాలలో నమోదు చేయించడం జరిగింది. ఈ సభ్యత్వ క్యాంపెయిన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి స్కూల్ గ్రాంటు, మెయింటెనెన్స్ గ్రాంట్ గత మూడు సంవత్సరాల నుండి విడుదల కాలేదని దీనివల్ల ప్రధానోపాధ్యాయులు పాఠశాల నిర్వహణ చాలా కష్టతరంగా ఉందని ఏపాఠశాలకు వెళ్లినా, ఉపాధ్యాయులు వాపోతున్నా రన్నారు. రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల శరత్ చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నన్నేసాన్ని భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి కొపోలు కిషోర్ కుమార్,ట్రెజరర్ చెక్క కోటేశ్వరరావు చిటితోటి రామకృష్ణారావు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అధికారులకు అవగాహన సదస్సు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005పై మండల స్థాయి లో అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. మండలం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం 12-10-2005న ఆమోదంలోకి వచ్చిందని తెలియజేశారు. ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం అధికార యంత్రాంగంలో పారదర్శకత తీసుకురావటం, అవినీతినిఅరికట్టడం, ప్రభుత్వం, వాటి విభాగాలు ప్రజలకు జవాబుదారిగా ఉండటం,సమాచారం పారదర్శకత ఉండటం, గురించి వివరించారు. ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించడం, ప్రభుత్వ యంత్రాంగం నుండి ఈచట్టం ద్వారా ఎలాంటి సమాచారం అయిన పొందవచ్చునని తెలిపారు. అలాగే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సెక్షన్5(1)మేరకు పౌర సమాచార అధికారి, సహాయ పౌరసమాచార అధికారి ఉంటారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యాన గ్రామ సహాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

### – తెలుగునాడు అంగన్వాడి ట్రేడ్ యూనియన్

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణం పరిష్కరించాలని తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ నేతలు కమిషనర్ వేణుగోపాలరెడ్డికి వినతిపత్రం అందించారు. గుంటూరు లోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యాలయం వద్ద సోమవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. అద్దంకికి చెందిన రాష్ట్ర అధ్యక్షురాలు గడ్డం అనంతలక్ష్మి మాట్లాడుతూ 30 నెలలు నిండిన పిల్లలందరూ రోజు వారి హాజరలోమార్పు చేయాలన్నారు. గ్రోత్ మానిటరింగ్‌ను రెండు యాప్‌లలో అప్లోడ్ చేయడం వంటివి సులభతరం చేయాలని కోరారు. కనీస వేతనం, ఉద్యోగభద్రత, కార్యకర్తలు/ ఆయాలకు ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయం, వీఆర్ఎస్ తీసుకునే అవకాశం, ఉద్యోగ విరమణ అనంతరం పింఛన్ కేటాయింపు, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు, 5సంవత్సరాల్లోపు చిన్నారులను పాఠశాలల్లో చేర్చుకోకుండా కఠిన నిర్ణయం తీసుకోవాలంటూ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కార్యదర్శి కొల్లి లక్ష్మినరసమ్మ, సామ్రాజ్యం, నాగజ్యోతి, మరియాంజీ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు కుర్చీలు, ర్యాకులు, కూలింగ్ వాటర్ క్యాన్లు బహుకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో డాక్టర్ ఉబ్బా దేవపాలన మనుమడు టి శరణ్ పాల్ సౌజన్యంతో నంబూరి వారి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఐదు కుర్చీలు, రెండు జింక్ ర్యాకులు, రెండు కూలింగ్ వాటర్ క్యాన్లు బహుకరించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు మురళీదేవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ అమెరికాలో ఉద్యోగం సంపాదించిన శరణ్ పాల్, తన తొలివేతనంలోని డబ్బుతో, పేద విద్యార్థులున్న ప్రభుత్వ పాఠశాలకు సహాయం చేయడం హర్షించవలసిన విషయమని, శరణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈఓ గంగాధరరావు మాట్లాడుతూ, మండలంలోని అన్ని పాఠశాలలకు రోటరీ సంస్థ అవసరమైన సహాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, డాక్టర్ ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, సందిరెడ్డి శ్రీనివాసరావు, అళహరి హరిప్రసాద్, అన్నంగి సుబ్బారావు, గణపతి, బోడపాటి సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దేవపాలనను రోటరీ సభ్యులు, పాఠశాల సిబ్బంది సత్కరించారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



అద్దంకి మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనకు సంబంధించి ప్రజలకు తెలియజేయడానికి "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలు పంపిణీ కార్యక్రమం సోమవారం మండలంలోని మణికేశ్వరం గ్రామంలో జరిగింది. నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేసి,స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో షేక్ బడావలి, ఈసువలి,లగ్గిశెట్టి అంజయ్య, మౌలాలి,మందా మాథ్యూస్, కరిముల్లా, దావీదు,కాలేషా, అజ్మతుల్లా, మందా రవి, రాంబాబు ,మందా రూబేను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీ పూర్వపు అధ్యక్షులు గోరంట్ల కన్నుమూత



అద్దంకి మేజర్‌న్యూస్: విశ్రాంత కళాశాల లెక్చరర్ మరియు రోటరీ పూర్వ అధ్యక్షులు, గోరంట్ల లక్ష్మీనారాయణ(81) సోమవారం కన్నుమూశారు. అద్దంకిలో పలు సేవకార్యక్రమాలకు విరాళాలిచ్చి భాగస్వాములయ్యారు. ఆయన మృతికి పలు సేవా సంస్థల ప్రతినిధులు సంతాపం తెలిపారు. ఆయన భౌతిక కాయాన్ని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,కార్యదర్శి చుండూరి మురళి సుధాకర్ ఇతర సభ్యులు దర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.




## ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిజిటన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ నూతన అధ్యక్షుని, వారి కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నగరంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు ఈదర వెంకటేష్, కార్యదర్శి గ్రందే పార్థసారథి కోశాధికారిగా బొమ్మిశెట్టి లక్ష్మణస్వామి, వారి టీం అందర్నీ కూడా మొదటి డిస్టిక్ గవర్నర్ చందోలు హరిప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్బులో కొత్తగా చేరినటువంటి మెంబర్స్‌ను సెకండ్ డిస్టిక్ గవర్నర్ లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయ్ చందు, విజయ్ కుమార్ రెడ్డి, నామినేని మోహన్ రావు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఎస్ వెంకటేశ్వర్లు, షేక్ షాకీర్, చిట్టెమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్ అధ్యక్షులు చలువాది శ్రీహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా క్లబ్బు ఫౌండర్ కూరపాటి రమేష్ పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు

### 29వ డివిజన్ సచివాలయాల్లో వార్డు సభలో పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీ




ఒంగోలు, మేజర్‌న్యూస్:అర్హులందరికి ప్రభుత్వసంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించడమే మాలక్ష్యమని 29వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి అన్నారు. ఎమ్మెల్యే దామచర్ల సూచనలతో డివిజన్‌లో 'స్వచ్ఛ హై సేవ' "ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాలను నిర్వహించారు. రాజాపానగల్ రోడ్డు-2, కొణిజేడు బస్టాండ్ సచివాలయంలో సచివాలయ సిబ్బంది వార్డు సెక్రటరీలు, చొప్పర రమణయ్య, వల్లెపు నాగలక్ష్మి, షేక్ అభినయ, చుండూరి సరోజినీ దేవి, చుండి కృష్ణకుమార్, అల్లాడి వాణి, జి. శ్రీదేవి, జి.వాసు, యస్. భాగ్యలక్ష్మి, టీ. మహేష్ బాబు, టీ. శైలజ, కె. సాయి నిరుపమ, టీడీపీ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, తెలుగుదేశంపార్టీ నాయకులు పోతంశెట్టి దుర్గాప్రసాద్, గుంజి విజయలక్ష్మి, ఎండ్లూరు నాగేశ్వరరావు, మేకల నరసింహారావు, మేకల నారాయణ డీలక్స్ మస్తాన్, ఆటో మస్తాన్ సయ్యద్ రబ్బాని, షేక్ అష్రఫ్ వలి, దేవరకొండ నవీన్, కండ్లగుంట మస్తాన్, సోమ నాయక్,షేక్ కాలేషా తెలుగు మహిళలు షేక్.షాహినా, సరస్వతి, ముత్యాల రమణమ్మ, యడవల్లి రవణమ్మ, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల నిందితుడు అరెస్టు, 3.41 లక్షల సామాన్లు స్వాధీనం



అద్దంకి, మేజర్‌న్యూస్: రహదారుల వెంబడి, నిర్జీవ ప్రదేశాల్లో టార్గెట్ చేస్తూ విలువైన వస్తువుల్ని అపహరించడం, ఆటోల్లో వాటిని తరలించి తక్కువ ధరకు అమ్ముకుంటున్న నిందితుడ్ని అద్దంకి పోలీసులు సోమ వారం అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి సుమారు రూ.3.41లక్షల విలువైన సామాన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను అద్దంకి సీఐ కృష్ణయ్య వెల్లడించారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట గ్రామానికి చెందిన తన్నీరు మధుబాబు తను చేసే కూలీ డబ్బులు సరిపోక 20 సంవత్సరాల నుండి దొంగతనాలు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనిపై ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అద్దంకి, మార్టూరు, జే పంగులూరు, మద్దిపాడు, సంతమాగులూరు, ఒంగోలు, కనిగిరి, ఇంకొల్లు, బల్లికురవ, చీమకుర్తి పోలీస్టేషన్ల పరిధి లో 39 దొంగతనాల్లో ప్రధాన నిందితుడుగా గుర్తించారు. ఈ ఏడాది జూన్, జులై నెలల్లో జైలు జీవితం గడిపి వచ్చిన తరువాత తిరిగి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు.ఇందులో భాగంగా అద్దంకి బల్లికురవ రహదారి లోని ఇటుకబట్టి వద్ద ట్రాక్టర్ ట్రాలీని అపహరించాడు. కలవకూరు రెండు దేవాలయాల్లోని వస్తువుల్నిమాయం చేశాడు. తిమ్మాయపాలెం ఇటుకబట్టీ సమీపంలోని ఇటుకబట్టి కార్యాలయంలోని వస్తువుల్ని దొంగిలించాడు. ఆటోను బాడుగకుతీసుకుని ఉమ్మడి ప్రకాశంజిల్లాల్లో సంచరించే ఈ నిందితుడు రహదారుల వెంబడి గల విలువైన వస్తువుల్ని కాజేసేందుకు రెక్కీ నిర్వహిస్తుంటాడు. ఈ క్రమంలోనే ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో నిందితుడిగా పోలీసు దస్త్రాల్లో ఉన్నాడు. అద్దంకి, బల్లికురవ పోలీస్టేషన్లలో నమోదైన కేసులకు గాను రూ.3,45,500విలువైన వస్తువులు మాయమయ్యాయి. అయితే నిందితుడి వద్ద రూ.3,41,500 విలువైన సామాను మాత్రమే స్వాధీనం చేసుకున్నారు. బల్లికురవ పోలీస్‌స్టేషన్ పరిధిలో మాయమైన వస్తువులు మాత్రం రికవరీ కాలేదు.

## స్వర్ణాంధ్ర -2047 మిషన్‌లో భాగస్వాములుకండి

### క్యూఆర్ కోడ్ ద్వారా ఆలోచనలు, సలహాలను పంచుకోండి

### జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర 2047 దార్శనికత పత్ర ఆర్థిక, సామాజిక అభివృద్ధితో పాటు వాతావరణ సుస్థిరతపై దృష్టిసారిస్తూ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారత్‌కు ఓ పెద్ద వృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించే ప్రణాళిక అని నవంబర్ 1న ఈ పత్రాన్ని ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోందని ఈబృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాల నుంచి సూచనలు, సలహాలు, స్పందనను తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అక్టోబర్ 5వ తేదీ వరకు ప్రజలు తమ ఫీడ్‌బ్యాక్‌ను అందించాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరారు. అధిక విలువ కలిగిన వ్యవసాయ, ఆహార శుద్ధి పవర్ హౌస్‌గా మార్చడం, స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ, సుస్థిర ప్రభుత్వం, డిజిటల్ సూపరిపాలన, వాతావరణ ప్రాధాన్యతగా అభివృద్ధి విధానం, సాంకేతికతతో కూడిన అందు బాటులో వైద్యం, నైపుణ్యం పెంపుదల తదితర అంశాలు ప్రాధాన్యతగా దార్శనిక పత్రం రూపొందుతోందని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా వివరించారు.

## గుంటూరు జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా శ్రీపతి ప్రకాశం

### పిసిసి ఛీఫ్ వైస్ షర్మిలను ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డిని కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మూడోసారి ఎంపిక చేయడం పట్ల వైయస్ షర్మిల రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలవాకప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. గుంటూరు జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జిగా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా శ్రీపతి మాట్లాడుతూ కాంగ్రెస్ అభివృద్ధికి తన వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నాకు ఈ పదవి ఇచ్చి గౌరవించినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కర్గేకి, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి, యువనేత రాహుల్ గాంధీకి, ప్రియాంక గాంధీకి రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.





## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### కమ్యూనిటి వైద్యశాలను సందర్శించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

కనిగిరి, మేజర్‌న్యూస్ : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యాధికారులు సమర్థవంతంగా పనిచేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, వైద్యులకు సూచించారు. సోమవారం ఉదయం మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్థానిక శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డితో కలసి కనిగిరి కమ్యూనిటి వైద్యశాలను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అత్యవసర సేవా విభాగంను, ఎక్స్ రే రిజిస్ట్రేషన్ గదిని, ఎన్ టి ఆర్ వైద్య సేవల కౌంటర్ ను, కాన్పులు, పిల్లల వార్డులను, నవజాత శిశుసంరక్షణ కేంద్రం తది తర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఆస్పత్రిలో రోగులకు అంది స్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. వైద్య సేవలో ఏమైనా లోపం ఉందా, వైద్యులు సక్రమంగా చూస్తున్నారా, ఆస్పత్రిలో చేరిన తర్వాత మీకు ఆరోగ్యం ఎలా ఉంది అని వివరా లను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసు పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా మంత్రి వైద్యుల కు సూచించారు. మంత్రి వెంట ఆర్డిఓ జాన్ ఇర్విన్, వైద్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం:ఎస్పీ ఏఆర్

### – జిల్లా పోలీసు మీకోసంకు 115 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పేర&ఒకన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'మీకోసం'కు ప్రజల నుండి 115 ఫిర్యాదులు అందాయి. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల వివరాలు సవివరంగా అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించాలని, జవాబుదారీతనంతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో పరిష్కారించాలని అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా సివిల్,భూ,ఆర్థిక తగాదాలు, అత్తరింటి వేదింపులు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఐటీ కోర్ సీఐ వి.సూర్యనారాయణ, ఒంగోలు తాలూకా సీఐ కె.అజయ్ కుమార్, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్యానెల్ అడ్వొకేట్ బివి.శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రామచంద్రాపురం 'ఇది మంచి ప్రభుత్వం'

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి సూచనలతో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 రోజుల్లో సంక్షోభంలో నుంచి మరో పక్క అభివృద్ధి ని అందించిఇది మంచి ప్రభుత్వం అని అని పించు కుందని టిడిపి నాయకులు మారెళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఇదే విధంగా విజయవాడలో తుఫాన్ భాదితుతులని ఆదుకోవడలో కానీ ముందడుగు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పంచాయితీ కార్యదర్శి హరిత, ప్రత్యూష,లావణ్య, ఆదిలక్ష్మి, నాగేందర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



సంతమాగులూరు మేజర్ న్యూస్ : మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సంతమాగులూరు మండలం మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఏల్చూరు శ్రీనివాసరావు ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శ్రీనివాసరావు మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మండల టిడిపి అధ్యక్షులు గాడి పత్రి వెంకటరావు టిడిపి నాయకులు చేవూరి వాసిరెడ్డి చినగాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల్లోనే ప్రజల మనస్సును గెలిచాము

### ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సుపరిపాలన

### ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే కూటమి సర్కార్ లక్ష్యం

### తూర్పు వెంకటపురంలో 'ఇది మంచి ప్రభుత్వం' సభలో ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ద్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, గ్రామాల్లో ప్రజలు కక్షలు, కర్పణ్యాల పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ప్రజలందరు ఐక్య మాత్యం ఉండి తమ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం మండలంలోని తూర్పు వెంకటపురంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ 100 రోజుల కూటమి పాలనపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకు న్నారు. మీ గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరించే లక్ష్యంతో మన ప్రభుత్వం ముందుకు వెళుతుందని నేను మీ ప్రతినిధిగా మాటిస్తున్నానని ఆమె వివరిం చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువత భవితగా స్ఫూర్తి ప్రధాతగా ఉన్న నారా లోకేష్ ఐదేళ్ల వైసీపీ పాలనలో గాడి తప్పిన రాష్ట్ర పాలనను గాడిలోకి తెచ్చేం దుకు చేస్తున్న నిరంతర యజ్ఞంగా పని చేస్తున్నార న్నారు. అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేందుకు అధికారులు, ఇటు మన ప్రజా ప్రతినిధులు, మన పార్టీ పెద్దలు మన కూటమి నాయకులు సమిష్టితో పనిచేసి ముందుకు తీసుకు వెళ్లాల్సిన కర్తవ్యం మనందరిపై ఉందని ఆ కర్తవ్యం




నిర్వహణలో నేను ముందుంటానని మీ అందరికీ మాట ఇస్తూ మన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో అనేక అద్భుతాలు సృష్టించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, బి.జె.పి నాయకులు తిండి నారాయణ రెడ్డి, యంపిడిఓ కుసుమ కుమారి, గ్రామ సర్పంచ్ అరేటి శ్రీలక్ష్మి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# రెడ్‌క్రాస్ ఉత్తమ సేవలు అందిస్తోంది

### జిల్లా అధికారులు జీవితకాల సభ్యులుగా చేరండి - జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం భవన్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ ముగింపు సమయంలో జిల్లా కలెక్టర్ అక్కడ హాజరైన జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా రెడ్ క్రాస్ వివిధ సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ చక్కని సేవలు అందిస్తోందని ముఖ్యంగా జిల్లాలో రక్త కొరత తీర్చేందుకు అంతర్జాతీయ స్థాయి బ్లడ్ బ్యాంకు నడుపుతున్నారని స్వచ్ఛంద రక్తదాన శిబిరాల్లో యువకుల వద్ద నుండి సేకరించిన నాణ్యమైన రక్తాన్ని సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఇటీవల కలెక్టర్ రెడ్ క్రాస్ అధ్యక్షహోదాలో రెడ్ క్రాస్ ప్రాంగణాన్ని బ్లడ్ బ్యాంకు ను సందర్శించారు. జిల్లా అధికారులందరు రెడ్ క్రాస్ జీవితకాల సభ్యత్వాన్ని తీసుకొని వారి శాఖలోని వారందరిని అలాగే వారి పరిధి లోని వారిని సభ్యులుగా చేర్చి రెడ్ క్రాస్ సేవలను విస్తృతపరచాలని కోరారు. రెడ్ క్రాస్ జీవితకాల సభ్యత్వం కేవలం పదకొండు వందలు మాత్రమేనని తెలియచేసారు. కలెక్టం ఈ ప్రకటన సమయంలో రెడ్ క్రాస్ చైర్మన్ ప్రకాష్ బాబు, రెడ్ క్రాస్ కార్యదర్శి స్టైప్ సిఈఓ లోకేశ్వరరావు, రెడ్ క్రాస్ ఏఓ



కాంద్ర సుధాకర్ వేదికపై వున్నారు.

# ఉప్పుగుండూరులో 'ఇది మంచి ప్రభుత్వం'



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరులో సోమవారం టిడిపి ఆద్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్బంగా కూటమి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో చేసిన కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పదకాల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని అందులో భాగంగా పింఛన్ తొలి నెలలో 7వేలు ఇవ్వడం ఆతరువాత ప్రతినెల 4వేలు ఇస్తున్నట్లు తెలిపారు అదేవిదంగా మెగా డిఎస్‌సి ద్వార ఘమారు 17వేల పోస్టులకు శ్రీకారం భర్తీకి శ్రీకారం చుట్టారన్నారు. విజయవాడ వరదల నేపద్యంలో 10రోజుల పాటు అక్కడనే ఉంటి సహాయక చర్యలు చేపట్టారని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అద్యక్షులు కాట్రగడ్డ చంద్రబాబు, మండల ఐటిడిపి అద్యక్షులు బెల్లం వెంకటేశ్వర్లు, జనసేన గ్రామ అద్యక్షులు బాలిశెట్టి నాగేశ్వరరావు, తెలుగు మహిళా నాయకురాలు కుంభా పార్వతి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పామూరులో మా భూమిని కబ్జా చేశారు

- సెంట్‌మార్క్స్ స్కూల్ అధినేత జయ కుమార్,
- పాస్టర్ యేసేవుపై చర్యలు తీసుకోవాలి
- కలెక్టరేట్ వద్ద బాధితులు ధర్నా, 'స్పందన'లో ఫిర్యాదు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : పామూరులో మా భూమిని కబ్జా వారిపై వారికి సహకరిస్తున్న రెవెన్యూ, పోలీస్‌లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బాధితులు జయప్రధ, జ్యోతిర్మయి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టి స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే పామూరు గ్రామంలో గల సెయింట్ మార్క్స్ స్కూల్ ప్రక్కన సర్వే నెం.205/4,206/4లో గల తెనాలి అన్నమ్మ 10 సెంట్ల స్థలాన్ని కబ్జా చేశారు. ఈ కబ్జాకు రెవెన్యూ అధికారులు అందరూ సహకరించడం జరిగిందన్నారు. గతంలో ఉన్న ఎమ్మార్వో షాకీర్ భాష ప్రస్తుత ఆర్ఐ, విఆర్వో, ఆర్టీవో ఉండటం జరిగింది.

అన్నమ్మ బ్రతికి ఉన్నప్పుడు తెలుగు బాప్టిస్టు చర్చి వారికి వ్రాసి ఇచ్చినారని, ఒక కాగితం పుట్టించుకొని ఆ ఆధారం ద్వారా పంచాయితీలో చర్చి నిర్మాణము చేసుకోవచ్చని, వారి వద్ద అనుమతి తీసుకొని గతములో చర్చీ కట్టాలని ప్రయత్నం చేశారు. ఈ స్థలము కబ్జాకు గురి అయినదని గతంలో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు ఇవ్వగా పామూరు మండల తహాశీల్దారు వారు విచారణ చేపట్టారు. ఈ విచారణను తాసిల్దారు రాతపూర్వకంగా వీడియో రూపంలో కూడా విచారణ చేయడం జరిగింది. తహసీల్దార్ విచారణ చేసినది పక్కనపెట్టి స్కూల్ ప్రిన్సిపాల్ జయకుమార్ దగ్గర డబ్బులు తీసుకొని రిపోర్ట్ తప్పుగా ఇచ్చినారు రెవిన్యూ రికార్డ్సులో కాలువ రోడ్డు అని ఉంటే మరి పంచాయతీ వారు చర్చి కట్టుకువడానికి అదే సర్వే నెంబర్‌లో పర్మిషన్ ఎలా ఇచ్చారు.

విచారణ చేపట్టి మా స్థలం మాకే వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాధికారులకు తెనాలి అన్నమ్మ కోడలు జయప్రద, మనవరాలు జ్యోతిర్మయి కోరుకుంటున్నారు.

# బాణాసంచా అక్రమ తయారీ, విక్రయాలు చేస్తే చర్యలు: ఎస్ఐ

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా బాణాసంచా తయారీ అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల పరిధిలోని బాణాసంచా తయారీదారులకు సోమవారం ఎస్సై. శివరామయ్య హెచ్చరికలు చేశారు. దీపావళి పండుగ దగ్గర పడుతుండ డంతో శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా బాణాసంచా తయారీదా రులను సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ పిలిపించుకొని వారితో సమావేశమై క్రాకర్స్ తయారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించవలసిన నియమ నిబంధనల గురించి పలు సూచనలు చేశారు.తయారీ కేంద్రంలో వాటర్ డ్రమ్ములను ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనలో విరుద్ధంగా బాణాసంచా తయారు చేయకూడదని అలా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. అలాగే



లైసెన్సులు, అనుమతులు లేకుండా అక్రమంగా అమ్మకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

## తిరుపతి జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా ఈదా సుధాకర్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ :తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా పీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా మాజీ అధ్యక్షులు ఈదా సుధాకర రెడ్డి నియమితులై య్యారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షులు షర్మిలారెడ్డి ప్రకటించారు. ఈ నియామకం పట్ల ఈదా సుధాకరరెడ్డి తన మీద నమ్మకంతో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షేత్రం, హిందువుల ఆరాధ్య దైవం అయిన తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుపతి జిల్లాకు తనను నియమించినందుకు పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. తిరుపతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని, స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయం, రాహూల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని, షర్మిలారెడ్డి నాయకత్వాన్ని, 2029లో రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

## 29 డివిజన్‌లో ముమ్మరంగా 'ఇది మంచి ప్రభుత్వ' ప్రచారం

### ఇంటింటికి పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీ కరపత్రాల పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: 29వ డివిజన్‌లో 'ఇదిమంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపడుతున్నారు. ఎమ్మెల్యే దామచర్ల ఆదేశాలతో డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం పరిపాలన 100 రోజులు పూర్తి అయిన శుభ సందర్భంగా డివిజన్లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు, స్టిక్కర్లు అందించి కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## చిన్నపాటి వానకే చెరువులా మారిన హైవే సర్వీస్ రోడ్డు



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : పది నిమిషాల వానకే సర్వీస్ రోడ్డు చెరువులా మారింది. సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి మద్దిపాడు మండల కేంద్రంలో ఉన్న జాతీయ రహదారి ఒంగోలు వైపు వెళ్ళు సర్వీస్ రోడ్డు చెరువులా మారింది. సర్వీస్ రోడ్డు ప్రారంభం నుంచి పాత పెట్రోల్ బంక్, శివాలయం,పోలీస్ స్టేషన్ ముందు, ఎమ్మార్వో ఆఫీస్,ఎంపీడీవో ఆఫీస్ కు వెళ్లే దారి మొత్తం జలమయం అయింది. వర్షపు నీరు వెళ్లే మార్గం లేక నీరు రోడ్డుపై నిలిచిపోయింది. వాహనదారులు,పాదచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కొంతమంది వాహనదారులు తప్పనిసరిగా ఆ నీటిలోనే వెళ్లడంతో వాహనదారుల టూవీలర్ల సైలెన్సర్ లోకి నీరు పోయి మరమ్మతులు గురవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

## పరిసరాల పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

అద్దంకి మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నాల్గవ వార్డు కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ అన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతహి సేవ పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నాలుగో వార్డ్ ఎన్టీఆర్ కళాశాల వద్ద పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తిరుపతమ్మ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పల్లెలు పట్టణాలు పరిశుభ్రంగా ఉం చేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. మెప్మా ఆర్పీలు అనిత, నాగరాజ, ఏఎన్ఎం మీనాక్షి, సమైక్య సంఘ సభ్యులు ఉన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లోను ప్రావీణ్యత సాధించాలి: ఎంపీపీ లలిత కుమారి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యత సాధించాలని భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి అన్నారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో సోమవారం బాలికలకు జరిగిన పోటిలను ఎంపీపీ జడ్పీ టిసి లు ప్రారంభించారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ మండల కోఆర్డినేటర్ చేబ్రోలు శ్రీనివాసరావు మాట్లాడు తూ భట్టిప్రోలు,సూరేపల్లి, ఐలవరం,వెల్లటూరు, పెసర్లం క,కే-పల్లికోన ఉన్నత పాఠశాలల విద్యార్థులు రెండు రోజులు జరిగే పోటిల్లో పాల్గొంటారన్నారు.అండర్ 14 అండర్ 17 విభాగాలలో కబడ్డీ, వాలీబాల్,కోకో పాటల పోటీలు నిర్వహించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు పులిలాజర్,ఎన్ దేవరాజులు,గ్రామ ఉపస ర్పంచ్ బుల్లె రామప్రసాదు, ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు,పీఈటీలు ఎండి అనూల్హక్,జివివిఎస్ నాగేశ్వరరావు,ఆర్ పద్మ,టి శ్రీనివాస్ రెడ్డి,వాక హరిప్రసాద్,డివి ప్రసాద్,కే లక్ష్మి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 25 న చెకుముకి సైన్స్ సంబరాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయాలని కోరుతూ జనవిజ్ఞానవేదిక సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వ రరెడ్డి చింతాయిపాలెం జెడ్పి హైస్కూల్ హెచ్ఎం టి. వెంకటరాజుకు చెకుముకి పత్రాలు అందచేశారు. 25వ తేదీన జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో 8, 9,10 తరగతుల విద్యార్థులకు జరిగే చెకుముకి టాలెంట్ పరీక్షలో విద్యార్థులు పాల్గొనాలని కోరుతూ కర్లపాలెం మండలం, చింతాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వెంకటరాజుకు చెకుముకి పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా జన విజ్ఞానవేదిక సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వ రరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు 34 ఏళ్ల నుండి జనవి జ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పి. పుష్పేంద్ర రెడ్డి , ఎం. రత్నరమేష్, ఎం పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ఏరియా వైద్యశాలలో స్వచ్ఛత హి సేవ వైద్య శిబిరం



బాపట్ల, మేజర్‌న్యూస్: స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణం శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల నందు పారిశుద్ధ కార్మికులకు భారతీయ జన తా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పా టు చేశారు. డిసిహెచ్ఎస్ భాగస్వామ్యంతో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కొప్పుల సిద్ధార్థ్ సారథ్యంలో డాక్టర్ ఎం భరత్ శివ వంశి, డాక్టర్ రూప ప్రియాంక, డాక్టర్ రేష్మ, డాక్టర్ సుజాత వైద్య బృందం 17 మంది ఆసుపత్రి పారిశుద్ధ కార్మికులను పరీక్షించి రక్త పరీక్షలకు సిఫార్సు చేసి రిపోర్ట్ లు వచ్చిన అనంతరం వాటి ఆధారంగా మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మామి డి రమేష్, బిజెపి హెల్త్ సెల్ కన్వీనర్ జి శ్రీహరి, బిజెపి మండల అధ్య క్షుడు కేవీ సూర్యనారాయణ, బిజెపి పట్టణ ఇంచార్జ్ ఏ రామరాజు, పారిశుద్ధ కార్మికుల సూపర్వైజర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ నే దిక్కు

- పుల్లలచెరువు మండలానికి ఇంచార్జ్ ఎంపిడిఓ నే దిక్కు
- మారుమూల మండలమని రెగ్యులర్ అధికారులు రాని వైనం




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు లో రెగ్యులర్ ఎంపిడిఓ కొరత వెంటాడుతోంది. మండల స్థాయిలో ప్రజలను, ప్రజాప్రతినిధులను సమన్వయం చేయడంలో ఎంపిడిఓ పాత్ర కీలకం.పుల్లలచెరువు మండలంలో గత ప్రభుత్వంలోనూ ప్రస్తుత ప్రభుత్వం లోనూ కొన్ని నెలలుగా ఇంచార్జ్ ఎంపిడిఓ నే దిక్కవుతున్నారు. ఇక్కడ ఏఓ, ఈఓపీఆర్డీ ఇంచార్జ్ ఎంపీడీఓ గా కొనసాగుతున్నారు.

**సంక్షేమం అమలెలాలి..?**

సంక్షేమ కార్యక్రమాల అమలు, లబ్ధిదారుల గుర్తింపు నుంచి మంజూరు వరకు ఎంపీడీఓ కనుసన్నల్లోనే జరగాలి. ప్రజలకు పథకాలు అందించడంలో క్షేత్రస్థాయి అధికారుల ద్వారా సమన్వయంతో ముందుకెళ్లాలి. ఇటువంటి బాధ్యతలున్న కొలువులో ఖాళీలతో కొంత నష్టమే.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందకపోయిన నేపథ్యంలో ఇంచార్జ్ ఎంపిడిఓ కొన్ని సార్లు సమాధానం చెప్పుకోలేని పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. అలాగే సచివాలయం పర్యవేక్షణ బాధ్యతను కూడా ఎంపీడీఓ నే చూసుకోవాలి. ఇక్కడ ఇంచార్జ్ఇంచార్జ్ ఎంపీడీవో కావడంతో కింద స్థాయి ఉద్యోగస్తులు ఆడింది ఆటగా పాడింది పాటగా వారి వ్యవహార శైలి ఉంటుంది. ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో ఎవరికి తెలియదు. సమస్యలపై వచ్చేవారి సమస్యలను పట్టించుకునే అధికారి లేరని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పుల్లలచెరువు మండలానికి రెగ్యులర్ ఎంపీడీవో వస్తాడా లేక ఇంచార్జ్ తోనే కాలం గడిచిపోతుందో వేచి చూడాలి.

**ఇక్కడకు వచ్చేవారే లేరాలి?**

ప్రకాశం జిల్లాలో పుల్లలచెరువు మారుమూల మండలం కావడంతో ఇక్కడికి వచ్చే అధికారులు ఎవరూ లేరు. ఒకవేళ జిల్లా స్థాయి అధికారులు రెగ్యులర్ ఎంపిడిఓ ను ఈ మండలానికి పోస్టింగ్ ఇచ్చిన వారు మంత్రులతో ఎమ్మెల్యేల తో వారి పలుకుబడి ఉపయోగించుకొని వేరే మండలాలకు వెళ్ళిపోతున్నారు. కనీసం ఈ మండలం వైపు రెగ్యులర్ ఉద్యోగస్తులు రావడానికి ఇష్టపడడం లేదు.అన్ని డిపార్ట్మెంట్ లోను ఇదే వ్యవహారం కొనసాగుతుంది. పుల్లలచెరువు మండలంలో రెగ్యులర్ ఉద్యోగస్తులు కంటే ఇంచార్జ్ ఉద్యోగస్తులు ఎక్కువ కాలం కొనసాగుతున్నారు.

# ఆహ్లాదకరంగా కూరాళ్యాస్ రికాన్ కార్యక్రమం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు కురాళ్యాస్ కార్యక్రమం అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు.రికాన్ కార్యక్రమంలో విచ్చేసిన13 క్లబ్బులు వాసవియన్లుపాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా గద్దం పవన్ కుమార్, ఇంటర్నేషనల్ ఎడిషనల్ ట్రెజరర్ రీకాన్ అబ్జర్వర్ గా జుజ్జూర్ శివకుమార్,క్యాబినెట్ సెక్రటరీ అధ్యక్షుడు మరియు రీజియన్ చైర్మన్ కూరాళ్ళ రవికుమార్- ధర్మపత్ని నాగసైదేశ్వరి గెస్ట్ ఆఫ్ హానర్ గా తూనుగుంట్ల సాయిబాబా పాల్గొన్నారు.మాడ వెంకట సుబ్బారావు, తమ్మన రమేష్ బాబు,ఐపిసి ఆఫీసర్లు, మునులూరి లక్ష్మీ రాధ,ఆర్ఎస్ జోన్ చైర్మన్లు క్యాబినెట్ ఆఫీసర్లుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో రైల్వేస్టే షన్ లోను మొక్కలు నాటి ఇంటర్నేషనల్ పతాకం ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలను జాతీయ జెండా ఆవిష్కరణ వాసవి మాత పతాకం ఆవిష్కరణ జరిగినది.అతిథులు కూరాళ్యాస్ రికాన్ గురించి ప్రసంగించి ప్రశంసించారు.ఈ విధానము అందరి ఆర్సీ లకు ఆదర్శప్రాయము కావాలని కొనియాడినారు సమావేశం అనంతరము 11 క్లబ్బులు బ్యానర్ ప్రజెంటేషన్ చేయడం జరిగినది 11 క్లబ్బులకు రీకాన్ అవార్డులు పంపిణీ చేయడం జరిగినది.బ్యానర్ ప్రజెంటేషన్కు మినిట్స్ బుక్స్ కు ఫోటో ఆల్బమ్స్ కు మాన్ మైలైజ్ కు ప్రత్యేకంగా అవార్డులు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమానికి 13 క్లబ్బుల నుండి సుమారుగా 250 మంది వాసవియన్లు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వచ్ఛత హి సేవ నిర్వహించిన ఎజీ బీటెక్ కళాశాల




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్ ఎస్ వాలంటరీ విద్యార్థులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు 15 రోజుల స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఏడవ రోజు బాపట్ల రైల్వే స్టేషన్ ప్రాంతంలో పిచ్చి మొక్కలను గడ్డి ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపట్ల రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ కాజోడ్ మాల్ మీనా పాల్గొని మాట్లాడుతూ మనం పనిచేసే పరిస రాలైనా, నివాసాలైనా ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. కే లావణ్య, డా. డి విజయ్ కుమార్, బోధన సిబ్బంది డా హెచ్ ప్రేమ్ కుమార్, డా. ఎన్ అశోక్ కుమార్, కళాశాల పిడి వెంకటేశ్వర రెడ్డి, రైల్వే స్టేషన్ సిబ్బంది నరేష్ కుమార్ పాల్గొన్నారు.

# పలు పంటల సాగుతో బహుళ ప్రయోజానాలు



తాళ్లు రు, మేజర్‌న్యూస్: వ్యవసాయాన్ని వ్యాపార దృ క్పదం లోను, సాంకే ఆకతత - రసాయన రహితంగాను, సాగుచేస్తే మంచి దిగు బడులు తో పా టు, ఆరిథకంగా, ఆరోగ్య పరంగా మేలు జరుగు తుందని మండల వ్యవసాయధికారి బి ప్రసాదరావు తెలిపారు. తూర్పు గం గవరంలోని పూర్తిగా ప్రకృతి సాగుతో పండించుచున్న క్షేత్రాలను పరిశీలించి, 20 సెంట్ల పొలం లో. వేసిన పలురకాల ఆకు కూరలు, కూరగాయులు, .పంటలు, పండ్ల చెట్లు పరిశీలించి, వేప గింజల తో. తయారు చేయబడిన . ద్రామం మరి యు ద్రవ జీవామృతం పిచ కారి చేయ డం వల్ల . పంటలు బాగా దిగుబడి వస్తుంది అని అన్నారు ప్రకృతిసాగు ఇంచార్జి పీ. నరసింహులు మాట్లడు తూ ఉల్లి, వేరుశనగ, ట మోట , మిరప, బెండ, వంగ, గోరు చిక్కుడు ఎర్ర తోటకూర, , గోంగూర, చుక్క కూర, మెంతి కూర, , ఆముదం, కాకర, , మొక్కజొన్న, మొదలగు 20 రకాల ఆహార పంటలు జీవామృతంతో పండిస్తున్నాడని ఆయన అన్నారు.

# మంచి ప్రభుత్వం కార్యక్రమం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డి చింతల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమ లో టీడీపీ నాయకులు ఘనంగా పాల్గొనడం జరిగింది. 100 రోజుల పరిపాలనలో పెన్షన్లు పెంచడం పెద వాళ్ళ కి 3 పూట్ల 5 రూపాయలకే అన్నా క్యాంటిన్లు ద్వారా భోజనం అందించడం. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం ద్వారా ప్రజలు 100 రోజుల కూటమి ప్రభుత్వం అమలు చేయడం ద్వారా ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు .

## చింతాయపాలెంలో మంచి ప్రభుత్వం



కర్లపాలెం,మేజర్‌న్యూస్:కర్లపాలెం మండలం చింతాయపాలెం పంచాయతీ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోడలకు స్టిక్కర్లను చింతాయపాలెం గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాస రావు అంటించారు.ఈ కార్యక్రమంలో కర్రి శ్రీనివాసరావు, దొప్పలపూడి రాజశేఖర్, ఈవూరి వెంకటస్వామి, కాటూరి వెంకటస్వామి,పీతా రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రహణ మొర్రి బాధితులకు ఉచిత వైద్యం

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా ఉప విద్యాశాఖాధికారులకు, మండల విద్యాశాఖాధికారులకు బసవతారకం స్మైల్ ట్రైన్ సెంటర్-బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్, సమగ్ర శిక్ష డాక్టర్ ముకుంద రెడ్డి ఆధ్వర్యం లో ఉచిత గ్రహణ మొర్రి (పెదవి చీలుక మరియు అంగిలి చిలుక) స్క్రీనింగ్ క్యాంపు సమగ్ర శిక్ష, బాపట్ల జిల్లా భవిత సెంటర్, ఉప్పరపాలెం రైల్వే గేటు దగ్గర, బాపట్ల నందు 25.09.2024 నిర్వహింపబడును. ఈ క్యాంపు నందు 6 నెలల నుండి 50 సంవత్సరాల వయసు గ్రహణ మొర్రి ఆపరేషన్ జరిగిన వారు, గ్రహణ మొర్రి ఆపరేషన్ చేసుకొని వారు ఈ శిబిరం నందు హాజరు కాగలరు. ఆపరేషన్ అవస రమైన వారితో పాటు ఇరువురి సహాయ కులుగా వచ్చే వారికి వసతి తో పాటు ఉచిత మందులు, ఆహార సౌకర్యము కల్పించబడును. డిశ్చార్జ్ అగు సమయం లో పేషంట్ కు 1000/- రవాణా చార్జీలు కుడా బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ వారిచే చెల్లించబడునని కావున జిల్లా లోని అందరూ ఉప విద్యాశాఖా ధికారులకు, మండల విద్యాశాఖాధికారులు, అంద రూ స్కూల్స్ ప్రధానోపాధ్యా యులు, ఈ శిబిరానికి ఎక్కువ మంది హాజరగు నట్లుగా చూడవలసిందిగా సమగ్ర శిక్ష, బాపట్ల జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినే టర్ వారు ఒక ప్రకటన లో తెలిపారు.

## పొలం పిలుస్తుంది

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద,దోర్నాల మండలం లో నేటి నుండి ప్రతి మంగళవారం మిరియు బుధవారం రోజు రెండు గ్రామాల చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారి. డి. జవహర్ లాల్ నాయక్ తెలి పారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు గ్రామం లోని పంటలను సందర్శి ంచి, రైతులకు పంటల పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరుగు తుంది. నేడు.జరగబోవు గ్రామాలు ఉదయం :చిన్నదోర్నాల మధ్యాహ్నం :జమ్మిదోర్నాల. జరుగుతున్నట్టు ఆయన తెలిపారు.

# గ్రంథాలయానికి సొంత భవనం ఏర్పాటు చేయాలని గొట్టిపాటి లక్ష్మికి వినతి



దర్శి, మేజర్‌న్యూస్ : దర్శిలోని గ్రంథాలయానికి సొంత భవనం సౌకర్యం కల్పించి గ్రంథాలయ నిర్వహణకు తోడ్పాటు అందించాలని దర్శి గ్రంథాలయ పాలకురాలువి. విజయకుమారి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ని కోరారు.

ఆమెను కలిసి వినతి పత్రం అందచేశారు. దర్శి శాఖ గ్రంథాలయానికి ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలో మూడు సెంట్లు స్థలము గతంలో కేటాయించడం జరిగినదని, ఆ స్థలంలో సొంత భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించవలసిందిగా కోరారు. దశాబ్ద కాలము నుండి ప్రైవేటు అద్దె భవనంలో గ్రంథాలయ నిర్వహణ జరుగుతుందని వివరించారు. గొట్టిపాటి లక్ష్మి సానుకూలంగా స్పందించారని విజయకుమారి తెలిపారు. గొట్టిపాటి లక్ష్మిని రిటైర్డ్ యంపిడిఓ పోకూరి అచ్చయ్య, పాఠకులు కలిశారు.

## గొట్టిపాటి లక్ష్మిని కలిసిన ఎమ్మెల్సీ అశోక్ బాబు



దర్శి, మేజర్‌న్యూస్ : టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్‌ను శాసన మండలి సభ్యులు అశోక్ బాబు మర్యాదపూర్వంగా కలిశారు. వారి నివాసంలో కలిసి పలు విషయాలపై చర్చించుకున్నారు మాట్లాడుకున్నారు. వారితో పాటు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యపాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు



తర్లుపాడు, మేజర్ న్యూస్: మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై నిబాధ్యత అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.అనంతరం గ్రామంలో గల దుకాణాల వద్ద పరిసరాల పరిశుభ్రతపై పంచాయితీకార్యదర్శి కాలంగి శ్రీనివాసులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హెూటల్ యజమానులకు పరిసరాలు పరిశుభ్రత వాటి వల్ల వచ్చే నష్టాలు లాభాల గురించి వివరించారు. నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ పిన్నెబోయిన వెంకట కాశయ్య, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సబ్ జైలును సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి శ్యాంబాబు




గిద్దలూరు, మేజర్‌న్యూస్ : విచారణ ఖైదీలకు జైలు న్యాయ సహాయ క్లినిక్ ద్వారా అందుతున్న అవకాశములను పర్యవేక్షించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి. కె.శ్యాంబాబు గిద్దలూరులోని సబ్ జైల్ ను సందర్శించారు. ఉచిత న్యాయ సహాయం పొందటానికి గల అర్హతలను విచారణ ఖైదీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరెండెంట్ యు.లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎన్. అహల్య, పారా లీగల్ వలంటీర్ అద్దంకి మధుసూధనరావు, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఇది మంచి ప్రభుత్వం'లో కౌన్సిలర్ రమేష్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సూచనల మేరకు గిద్దలూరు టౌన్ 6 సచివాలయం 11వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ లోక్కు రమేష్, టిడిపి నాయకులు వెలిశెట్టి వెంకటప్ప, మోడీ కృష్ణ మానం, పీరయ్య, కొప్పు కార్తీక్, సచివాలయ సిబ్బంది శశిధర్ వైపి రంగయ్య, మాధవరెడ్డి, విమల మౌనిక, రాజేష్, విన్సెంట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి గొట్టిపాటికి పుష్పగుచ్ఛం అందజేసిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్ : విద్యుత్ శాఖ మంత్రిగా మొదటిసారి పామూరుకు విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కనిగిరి టిడిపి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో కలిసి తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పామూరు పట్టణంలో 53 కోట్ల నిధులతో అంతర్గతంగా ఉన్న రోడ్లను సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు వచ్చిన సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి,పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), బొల్లా నరసింహారావు, గుంటుపల్లి శ్రీనివాసులు,గొడుగులూరి కిరణ్, షేక్.ఖాజారంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డి జ్ఞాపకాలు మరువ లేనివి

### మాజీ ఎమెల్యే పాపారావు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్ : టిడిపి నాయకులు మారెడ్డి రామిరెడ్డి జ్ఞాపకాలు మరువ లేనివని మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. మండలం లోని పూరిమెట్ల గ్రామంలో జరిగిన రామిరెడ్డి 3 వ వర్ధంతి కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. రామిరెడ్డి కుమారుడు మారెడ్డి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. రామిరెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు మానం రమేష్, శాగం కొండారెడ్డి, పూసల పవన్, పూసల చిన్నయ్య, మాజీ యంపిపి కోడిగా మస్తాన్, సిపియం నాయకులు బోడపాటి హనుమంత రావు, తూము రాఘవ రెడ్డి, లక్కీరెడ్డి సుబ్బారెడ్డి, ఇడమ కంటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవుని శిక్ష నుండి జగన్ తప్పించుకోలేడు

### తెలుగు యువత అధికార ప్రతినిధి బాలకృష్ణ

దర్శి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యేక్ష ద్యేవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంతో ఆడుకున్న జగన్ అండ్ కో టీం దేవుడి సన్నిధిలో శిక్ష తప్పదని నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి గుర్రంబాల కృష్ణ అన్నారు. వైసిపీ నేతలు చేసిన తప్పుడు పనులు వలన కోట్లాది మంది భక్తులు మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. తప్పు చేయక పోతే వైవి సుబ్బారెడ్డి విజేలెన్స్ విచారణను ఆపమని కోరుకు ఎందుకు వెళ్లాడని నిలదీశారు. జగన్ టీం అక్రమాలు ఎప్పటికి అయిన బయటకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు.

## విజయవాడ వరద బాధితులకు రూ.50వేలు ఆర్ధిక సహాయం



అర్ధవీడు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి అర్ధవీడు మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం తమ వంతు సహకారంగా రూ.50 వేలు చెక్కు ద్వారా ఎమ్మెల్యేకు అందచేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సభ్యులు ఎం.మల్లికార్జునరావు, బంకు రంగయ్య, షేక్ అబ్దుల్, వెంకటేశ్వర్లు, సుభాని, మాకా వెంకటసుబ్బయ్య, ఏ. వెంకటేశ్వర రెడ్డి, కారే శ్రీనివాసులు, నరేంద్ర రెడ్డి, రవి, రాధాకృష్ణ, చాంద్ బాషా, రఘు కోటి తదితరులు పాల్గొన్నారు.

## అధిక రేట్లకు మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్ : ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌లో భాగంగా పెద్దారవీడు ఎస్.ఐ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మద్దలకట్ట గ్రామానికి చెందిన వ్యక్తి, మద్యాన్ని అధిక రేటు అమ్ముకునే ఉద్దేశంతో అక్రమంగా తరలిస్తూ ఉండగా, అతనిని అదుపులోకి తీసుకొని అతని వద్ద 35 క్వార్టర్ బాటిల్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలలో అక్రమ మద్యం వ్యాపారం చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దారవీడు ఎస్ఐ పి అనిల్ కుమార్ హెచ్చరించారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి హుండీ ఆదాయం రూ.10,08.795లు



మార్కాపురం, మేజర్ న్యూస్ : పట్టణంలో వెలిసిన లక్ష్మి చెన్న కేశవ స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు చేయడం జరిగింది. సంవత్సరం ఒక నెలల కాలంలో స్వామి హుండీ ఆదాయం పది లక్షల 8 వేల 795 రూపాయలు వచ్చినట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకోవాలి




త్రిపురాంతకం, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన త్రిపురాంతకం ఒకటవ రైతు సేవా కేంద్రం సమాచార హక్కు చట్టం నందు 2005పై మండల స్థాయిలో రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ కుమార్ ఉత్తర్వులు, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గుంటూరు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఒంగోలు ఎస్. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం త్రిపురాంతకం రైతు సేవ కేంద్రం నందు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక మండల రెవెన్యూ తాసిల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల వ్యవసాయ ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సహాయ ప్రజా సమాచార అధికారి వారి పేర్లను సెల్ ఫోన్ నెంబర్లు సూచిస్తూ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ఈ చట్టం ద్వారా ప్రతి పౌరుడు ప్రభుత్వం, అనుబంధ సంస్థల ద్వారా ఎటువంటి సమాచారాన్ని అయినా పొందవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఉద్యాన వన సహాయకులు రైతులు పాల్గొన్నారు.

# భూసమస్యను పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: అపరిష్కృతంగా ఉన్న తమ భూసమస్యను పరిశీలించి పరిష్కరించాలని మండలంలోని రేగులచెలక గ్రామస్థుడు యారవెంకటసుబ్బయ్య సోమవారం స్పందనలో తహశీల్దార్ డి.మంజు నాథరెడ్డికి ఫిర్యాదుచేశారు. రేగులచెలక రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 41/4లో 2.77సెంట్లు భూమి ఎన్నోసంవత్సరాలుగా సాగుచేసు చేస్తున్నామని కొందరు రెవెన్యూ అధికారులు సిబ్బంది తమపేరున ఉన్న రికార్డులను తారుమారు చేసి ఇతరులపై రికార్డుల్లో నమోదు చేసినట్లు తమభూమి తమకు చెందేవిధంగా న్యాయం చేయాలని పలుమార్లు రెవెన్యూ అధికారులు చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని తమకు న్యాయంచేసి తమభూమి సమస్యను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారుకు ఫిర్యాదు చేశారు.

# ఎమ్మెల్యే ఇంటూరికి లారీ ఓనర్స్ అసోసియేషన్ విరాళం అందజేత

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని ది స్కందపురి లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కోసం రూ 101116 రూపాయల విరాళాన్ని అందించారు. లారీ యజమానుల ఆహ్వానం మేరకు ఆదివారం రాత్రి అసోసియేషన్ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఆత్మీయ స్వాగతం పలికి ఘనంగా సత్కరించి విరాళాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ వరద బాధితుల కోసం ఎంతోమంది ఉదారంగా వస్తువులు, నగదు రూపేణా విరా ళాలు అందించి పెద్దమనసు చాటుకున్నార న్నారు.



ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గుండవరపు పెదశేషయ్య, ప్రెసిడెంట్ కంచర్ల మాధవరావు, సెక్రటరీ మందలపు గోపి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి గొట్టిపాటిని సత్కరించిన రజ్జాబ్ బాషా

సిఎస్‌పురం, మేజర్ న్యూస్ : సోమవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం వచ్చిన రాష్ట్రవిద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటిరవికుమార్‌ను పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా బ్రదర్స్ సత్కరించారు.

ఈసందర్భంగా కోవిలం పాడు గ్రామానికి సంభందించి సమస్యలను మంత్రి గొట్టిపాటి,ఎమ్మెల్యే ఉగ్ర దృష్టికి తీసుకువచ్చి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.



## ఎమ్మెల్యే ఇంటూరి అభ్యుదయ పాఠశాల యాజమాన్యం విరాళం

ఉలవపాడు, గుడ్లూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరులోని అభ్యుదయ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి విజయవాడ వరద బాధితులకు 53,443 రూపాయల విరాళాన్ని కందు కూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు.పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి,బొకే అందజేశారు.ఈకార్యక్ర మంలో స్కూల్ హెచ్ఎం టి.కలగారెడ్డి, మలిశెట్టి ఏసు బాబు, అద్దంకి వెంకట అజయ్ కుమార్,వి. వెంకటేశ్వ ర్లు, డి.సోమానాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీజేపీ నాయకులు

గిద్దలూరు మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ మొదటి ప్రారంభిం చిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గిద్దలూరు అసెంబ్లీ పరిధి లో దిగువ మెట్ట గ్రామం లో సభ్యత్వం కు ప్రజలు విశేష ఆదరణ లభించింది. ఈ సభ్యత్వ నమోదు ద్వారా ప్రపంచము లో అత్యధిక ప్రజాదరణ పొందిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని ప్రజలు ఉచ్చాహం చూపడం చాల సంతోషం , ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,కొత్తగా పార్టీ లో చేరిన దిగువ మెట్ట గ్రామం పంచాయతీ సర్పంచి అంజి నాయక్, యువ నాయకులు కె కృష్ణ , కల్యాణ్,మరియు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సర్పంచ్ సుశీల మృతి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పి.తక్కెళ్ళపాడు సర్పంచ్ ఆలూరి. సుశీల, (53) గుండెపోటుతో మృతి చెందారు. తక్కెళ్ళపాడు గ్రామంలో మృతిచెందిన సర్పంచి ఆలూరి సుశీల మృతదేహాన్ని సోమవారం నాడు ఎంపీపీ బుడంగుంట విజయ, జడ్పీటిసి దుంపా రమణమ్మ, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల వైసీపీ అధ్యక్షులు దుంపా. చెంచిరెడ్డి, వైస్ ఎంపీపీలు తన్నీరు రాగమ్మ, మండవ సులోచనలు మండల పరిషత్ ఏవో డి.ఎస్.వి.ప్రసాద్, దర్శి నాగమణి, ఎం శైలజ, టి.వెంకట్ రెడ్డి, షేక్ పాత్యా సాహెబ్, ఈ.విజయలక్ష్మి, బి.కోమలి, బొడ్డు రామారావు, తదితరులు ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు ఎన్. ప్రతాప్ కుమార్, ఎం. వెంకటేశ్వరరావు, గ్రామాల నాయకులు నలమోతు శ్రీనివాసరావు, బండారు లక్ష్మీనారాయణ, ఎం. శ్రీనివాసరావు, దుంపా. ఎల్లమందరెడ్డి, ఎం అమర్నాథ్, మండవ వెంకటనారాయణ, బొల్లినేని కృష్ణయ్య, టి. నరసింహారావు, నల్లూరి భాస్కరరావు పలువురు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఘన నివాళులు అర్పించారు. మృతురాలు సర్పంచి ఆలూరి సుశీలకు భర్త ఆలూరి వెంకటేశ్వర్లుతో పాటు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉంది.

## వారంలో రెండు రోజులు 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం



రాచర్ల, మేజర్‌న్యూస్ : రాచర్ల మండలంలో రేపటినుండి అనగా మంగళ, బుధవారా లలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల వ్యవ సాయ అధికారి షేక్ అబ్దుల్ రఫిక్ తెలిపారు. వారంలో రెండు రోజులు అనగా మంగళ, బుధవారాలలో వ్యవసాయ, అనుబంధ శాఖలన్నీ కలిసి పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు అందరూ కలిసి పొలాలకు వెళ్లి ప్రస్తుతం ఉన్న పంటలలో పురుగులు మరియు తెగుళ్ల సూక్ష్మ పోషక లోపాలను గుర్తించి తరువాత గ్రామంలో మీటింగ్ నిర్వహించి అందులో పరిశీలించినటువంటి అంశాలను చర్చించడం జరుగుతుంది అలాగే వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా అమలవుతున్నటువంటి వివిధ పథకాలను గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

## నూతన ఎస్ఐగా సంపత్ కుమార్ బాధ్యతలు




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు నూతన ఎస్సైగా యల్ సంపత్ కుమార్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ కు సాధారణ బదిలీల్లో భాగంగా వచ్చిన ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఘనంగా వారికి స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూ అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

## ఎస్ఐ సుమన్‌ను కలిసిన షేక్ బుజ్జి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్ : స్థానిక పోలీసుస్టేషన్ యస్ఐ ఆర్ సుమన్‌ను మండలంలోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు షేక్ బుజ్జి(సర్పంచ్)మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యస్ఐను శాలువాతో సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని శాంతిభద్రతలకు ప్రతిఒక్కరు సహకరించాలని గ్రామాల్లో ఘర్షణలు లేకుండా ఉండాలని బుజ్జికి సూచించారు.



## మంచి ప్రభుత్వం కార్యక్రమం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: నేడు మండ లంలోని కొండారెడ్డి పల్లి గ్రామంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్రె నరసింహాడ్డి గారి ఆధ్వర్యంలో జరు గుతున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్ర మాన్ని మండల పరిధి లోని 23 పంచా యితీల గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, బూత్ యూనిట్ కస్టర్ ఇన్చార్జీలు రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి మం డల స్థాయి మరియు అనుబంధ సంఘాల నాయకులు తప్పనిసరిగా ఉదయం 11 గంటలకు కొండారెడ్డిపల్లి గ్రామానికి రావలసినదిగా మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు.

## మండలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



సిఎస్ పురం,మేజర్‌న్యూస్:స్కూలుగేమ్స్ ఫెడరేషన్ ఎంపిక మండలస్థాయి క్రీడాపోటీలను అండర్14, అండర్17 బాలబాలికలకు సోమవారం మండలంలోని పెదరాజుపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఇఓలు, నాయకులు ప్రారంభించారు.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో ఉండే ప్రతిభను వెలికి తీసేందుకు మండలస్థాయి క్రీడాపోటీలు దోహదపడతాయని అంతే కాకుండా క్రీడలు మానసిక ఉల్లాసం ఉత్సాహం అందిస్తాయని అన్నారు. ఈసం దర్భంగా వివిధ పోటీలను మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, నాయకులు ఉపాధ్యాయులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంఇఓలు జె.ప్రసాదరా వు,ఆ ర్.కొండారెడ్డి,ప్రధానో పాధ్యాయుడు సురేష్, బొమ్మనబో యిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాల కొండయ్య, ఏ.రామకృష్ణం రాజు,బొబ్బూరిరమేష్, దర్శిఆదినారా యణ,మండలంలోని పలువురు ప్రధానో పాధ్యాయులు,పిఇడిలు, ఉపాధ్యాయసిబ్బంది,స్థానికులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

కొండేపి, మేజరన్యూస్: నేటి నుండి మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమాలను వారంలో రెండు రోజులు మంగళ బుధ వారాలలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిధిలోనే గ్రామాల రైతుల పొలాలను సందర్శించి పంటల యొక్క స్థితిగ తులను పరిశీలించటం జరుగుతుందన్నారు పంటలలోనే చీడ పీడలను గుర్తించి తగు సూచనలు సలహాలు ఇవ్వటం జరుగుతుందన్నారు 24.9.24 మంగళవారం ఉదయం 8.30 నుండి 12గంటల వరకు పెట్లూరు మధ్యాహ్నం 2 గంటలనుండి సాయంత్రం 5.30 వరకు మూగచింతల 20.9.24 బుధవారం ఉదయం 8.30 నుండి 12 గంటల వరకు చిన్నకండ్లకుంట మధ్యాహ్నం 2 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు తాటాకులపాలెంలో జరుగుతుందన్నారు ఈకార్యక్రమంలో రైతులు అందరూ పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు.

## కారుమంచి కాలువ కట్ట వద్ద రివిట్ మెంట్ వాల్ నిర్మించాలి

చీమకుర్తి, మేజరన్యూస్: మధుకాన్ క్వారీలోతెగిపోయిన కారుమంచి కాలువకట్ట వద్ద రివిట్ మెంట్ వాల్ నిర్మించి పూర్తిస్థాయిలోనీటిని పునరుద్దరించాలని,తాగు సాగు అవసరాల నిమిత్తం చెరువుని పూర్తిగా నింపి వరిసాగుకు సాగర్ నీరు ఇవ్వాలని,విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించే ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరిం చుకో వాలని సీపీఎంకూనంనేనివారిపాలెం శాఖా మహాసభ డిమాండ్ చేస్తున్నది. సోమవారం కేవీ పాలెం శాఖా మహాసభ కేవీ పాలెం పంగులూరి అంజయ్య భవన్ లో జరిగినది. ముందుగా సీపీఎం జెండావిష్కరణ చేసి మహాసభను ప్రారంభించారు.ఈ మహాసభలో గ్రామ సభ్యులు పాత్తూరి సురేష్,కొల్లూరి వెంకటేశ్వర్లు,పమిడి రామారావు,దర్శి సుధాకర్, పమిడి నరసింహారావు, మాదాల నారాయణ,మాదాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మాటమీద నిలబడే ప్రభుత్వం టీడీపీ పార్టీ: మంత్రి గొట్టిపాటి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి మాటమీద నిలబడే ప్రభుత్వం తెలుగుదేశం అని రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోనిలోని వెలిగండ్లలో రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పాలనలో భాగంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 65 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చిన రాష్ట్రం భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేదని అన్నారు. వృద్ధులకు 3000 నుండి 4 వేలకు వికలాంగులకు 3000 నుండి 6000 పెంచడం జరిగిందని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి రైతులను వైసిపి దుర్మార్గ పాలన నుండి విముక్తి కలిగిం చామని అన్నారు. రాష్ట్రంలో పేదవారి ఆకలి తీర్చేం దుకు 175 అన్నా క్యాంటీన్లను ప్రారంభించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమ ంలో మండల ప్రత్యేక అధికారి అర్జున్ నాయక్, ఆర్డీవో జాన్ ఇర్విన్, తహసిల్దార్ సువర్ణ, ఎంపీడీవో రామచం ద్రరావు, రంగా కృష్ణ, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు శ్యామ లకాశిరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెం కటరెడ్డి, కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి,చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, చల్లా సురే ంద్రబాబు, బీర వెంకటేశ్వర రెడ్డి, ముక్కు పెద్దిరెడ్డి, ముక్కు వెంకట శ్రీరాములు రెడ్డి, రావి శ్రీనివాసులు, మీనిగా కాశయ్య, సాల్మన్ రాజ్, కొండు విజయ భాస్క ర్ రెడ్డి అక్కి శ్రీనివాస్ రెడ్డి,కర్నాటి భాస్కర్ రెడ్డి, కారం పూడి వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియేల్ జోషఫ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య సమస్యలు ఏర్పడకుండా వారికి అవసరమైన వైద్య పరీక్షల కోసం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ ఎముకల నిపుణులు డాక్టర్ షేక్ అబ్దుల్ కలాం,చర్మవ్యాదుల డాక్టర్ ఉమాదేవి ,ఈ ఎన్ టి డాక్టర్ రాంబాబు ,జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ హరీష్ ,డాక్టర్ ప్రియర్శా నంద లు పారిశుధ్య కార్మికులను పరీక్షించి వైద్య సలహాలు అందించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్,శానిటరీ సెక్రటరీలు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జి.ఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, ఆరోగ్య సిబ్బంది,పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు మండలం మెపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు ఇళ్లకు వెళ్లి,వంద రోజుల్లో సాధించిన ప్రగతిని వివరించి ప్రజావేదికలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.నిండు మనసుతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు పట్టుదలతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టారని,అభివృద్ధి పరుగులు పెడుతుందని,ఈ ప్రభు త్వంలో ప్రజలకు మేము జవాబుదారీగా ఉండదలుచుకున్నామని,అధికారులు బాధ్య తగా, మంచి పేరు తెచ్చు కునేలా పనిచేయాలని,ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే చెప్పారు.కౌలు రైతు లందరూ సర్టిఫికెట్లు తీసుకుంటే,ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్ట పోయినప్పుడు తప్పక సహాయం అందు కోవచ్చని,ఆర్.డి.ఎస్.ఎస్ స్కీం ద్వారా గ్రామాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలు మార్చుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ వెంకటే శ్వర్రావు,తహశీల్దార్ ఇక్బాల్, సర్పంచ్ పరిమళపాల్, నియోజకవర్గ పరిశీలకురాలు కే.కుసుమకు మారి, గ్రామ టిడిపి అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు,మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి,నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తన్నీరు ఏడుకొండలు,మాజీ ఎంపీటీసీ తన్నీరు శ్రీను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్య క్షుడు రాయపాటి శ్రీనివాసరావు,గ్రామ టిడిపి నాయ కులు బొడపాటి నరసింహం, తోకల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# పచ్ఛదనం,పరిశుభ్రత ప్రతిఒక్కరి భాధ్యత



సిఎస్ పురం,మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హీసేవ కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా స్వచ్ఛత హీసేవపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో రహదారుల వెంబడి ర్యాలీప్రదర్శన నిర్వహించారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ శుభ్రత పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యత అని ప్రధానమంత్రి నరేంద్రమో డీ,ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిపే విధంగా ప్రతిఒక్కరు తమయింటి పరిసరాలను రహదా రులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా ప్రతిఒక్కరు భాధ్యతగా మొక్కలునాటి పెంచాలని పచ్చదనంతో గ్రామాలను నింపాలని పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని పచ్చదనం పరిశుభ్రత ప్రతిఒక్కరి భాధ్యత అని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు.ఈకార్యక్రమంలో బి.వెంగయ్య, కె.వెంకటస్వామి, తోకలపోలయ్య,షేక్ పాచ్చాసాహెబ్, కామనబో యినశ్రీను, రమణారావు, తిరపతయ్య,సచివాలయం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ సంచులు వద్దు జనపనార సంచులు ముద్దు



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ సంచులు పెట్రోలియం నుండి తయారవుతాయి, ఇది పునరుత్పాదక సహజ వనరు, ఇది ముఖ్యమైన సహజ వనరును తగ్గిస్తుంది. పోల్చి చూస్తే, జ్యూట్ బ్యాగ్ తయారీకి సహజంగా పెరిగిన జనపనార మాత్రమే అవసరం. ఫలితంగా, మన సహజ వనరుల క్షీణతను నివారించడానికి ప్లాస్టిక్ సంచుల కంటే జనపనార సంచులు పర్యావరణ అనుకూలమైనవి అన్నారు రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ కాజోడ్ మాల్ మీనా. బాపట్ల పట్టణం రైల్వే స్టేషన్ ప్రాంతం నందు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఒంగోలు రీజనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు జనపనార సంచులను వాడమంటూ కళా జాతర ద్వారా ప్రదర్శన చేసి ప్రయాణికులకు, ఆటో డ్రైవర్లకు, రైల్వే స్టేషన్ సిబ్బందికి అవగాహన కల్పించి జ్యూట్ బ్యాగ్స్ ని వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ కాజోడ్ మాల్ మీనా పాల్గొని మాట్లాడుతూ మనమందరం ప్లాస్టిక్ సంచులను వాడకుండా వాటి స్థానంలో జనపనార సంచులను ఉంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటానికి సహాయం చేద్దాం. ఈ దిశలో ఒక చిన్న అడుగు కూడా ప్లాస్టిక్ ప్రమాదాల నుండి ప్రపంచాన్ని రక్షించడంలో సహాయపడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి రామకోటయ్య, శ్రవణం చంద్రారెడ్డి, రైల్వే సిబ్బంది నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల రాకపోకలకు వెళ్లే జర దారి చూపండి : తోట తిరుపతిరావు



కురిచేడు, మేజర్‌న్యూస్: పూర్వకాలం నుంచి మూగజీవాలపై ఆధారపడి జీవిస్తున్న గొర్ల కాపరిదారులకు ప్రస్తుతం నిరాశ ఎదురవుతుంది. గత ఐదు సంవత్సరాల నుంచి భూ అక్రమ దారుల నుండి అనుక్షణం వారికి నరకప్రాయంగా తయారైన విషయం మండల గొల్లపాలెం గ్రామానికి చెందిన గొర్రెల పెంపకం దారులది. విషయానికొస్తే పంచాయతీలోని గొల్లపాలెం గ్రామస్తులు వారి మూగజీవాలు మేతకు తీసుకెళ్లాలంటే పూర్వకాలం నుండి కూడా బాట కలదు. ఆ పాటను కురిచేడు గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించుకున్నారని గత సంవత్సరం 2023లో ఏపీ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు గొర్రెలతో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన ప్రదర్శించారు. అప్పటి ఎమ్మార్వో వెంటనే ఆ పాటను ఆక్రమదారుడి శర నుండి కాపాడి మూగజీవాళ్ళు రాకపోకలకు దారిని తయారు చేసి చూపింది. అయితే ఆక్రమదారుని ఆశ తీరక మళ్ళీ ఆ మూగజీవాల మేతకు వెళ్లే బాటను ఆక్రమించుకొని తన ఆనందాన్ని తనకే సొంతం చేసుకున్నాడు. తిరిగి పంట పొలాల సమయంలో మూగజీవాలు రాకపోక లకు అవాంత్రాలు ఏర్పడటంతో వారు తమ గోడును తిరిగి ఏపీ గొర్రెల మేకల పెంపకం దారుల ప్రధాన కార్యదర్శి తిరుపతిరావుకు విన్నపించుకోగా ఆయన సోమవారం ఎమ్మార్వో కార్యాలయంలో ఆక్రమదా రులు శరణుండి మూగజీవాలకు మేతకు వెళ్లే బాటను చూపమని అతనిపై చర్యలు తీసుకోమని డిమాండ్ చేశారు.